# "జనస్వరం"కి మూడేళ్లు



2020 జూలై 14న ట్విట్టర్ ద్వారా వెబ్‌సైట్, మొదటి ఈ-వారపత్రిక ప్రారంభం




2021 అక్టోబర్ 19న జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గారు "జనస్వరం న్యూస్"ను అభినందించినప్పటి దృశ్యం. అలాగే జనసేన నాయకులకు, టీంలకు ఉచితంగా వెబ్‌సైట్‌ను, జనసేన "వారాహి విజయ యాత్ర" పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను రూపొందించాం.



2022 జనవరి 1న పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారి ఆశయాలతో కూడిన క్యాలండర్‌ను క్షేత్రస్థాయి పంపిణీ చేశాం - 3000 కాపీలు ప్రచురణ అయ్యాయి



2022 జనవరి 1న జనసేన వీరమహిళలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, జనసేన పోరాటాలను వారం వారం వ్యాసాల రూపంలో రాసే విధంగా "నారీస్వరం" ప్రారంభించాం



2021 సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని రూపొందించిన స్పెషల్ మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం - 3000 కాపీలు ప్రచురణ అయ్యాయి



2023 జనవరి 1న నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం - 5000 కాపీలు ప్రచురణ అయ్యాయి




2021 జనవరి 26న ఉత్తరాంధ్ర జనసేన నాయకులు "జనస్వరం న్యూస్" ఆండ్రాయిడ్ యాప్‌ను ప్రారంభించారు..





2022 సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని రూపొందించిన స్పెషల్ మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



స్థానిక పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో 60 మందికి పైగా జనసేన అభ్యర్థులకు ఉచితంగా పాంప్లెట్ డిజైన్స్ చేసి అందజేశాము..





జనసైనికుల సహకారంతో "జగన్ చేసిన 100 మోసాలు" 4 పేజీల పాంప్లెట్‌ను 10000 కాపీలు ముద్రించి క్షేత్రస్థాయిలో పంచాము.

జనసేన పార్టీని ప్రజలకు చేరువ చేసేందుకు సరిగ్గా మూడేళ్ల క్రితం ఒక చిన్న బ్లాగ్‌గా ప్రారంభించాం.. నేడు వెబ్ మీడియా, దినపత్రిక స్థాయికి చేరిందంటే ప్రతి ఒక్క పాఠకునితోనే తోడ్పాటు వెలకట్టలేనిది.. ఇందుకు సహకరించిన ప్రతి పాఠకునికి, జనసైనికులు, వీరమహిళలకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము..

ఇట్లు
జనస్వరం టీం



నాకు రక్తం ఇవ్వండి..

మీకు నేను స్వాతంత్ర్యం ఇస్తాను..

- సుభాష్ చంద్రబోస్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 156 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (23-07-2023) | పేజీలు : 10


# జగన్... ఎన్ని విచారణలైనా చేస్కో.. నేను ప్రశ్నిస్తూనే ఉంటా!

- **జైలుకెళ్లడానికైనా... దెబ్బలు తినడానికైనా సిద్ధం**
- **అరెస్టు చేసుకోండి.. చిత్రహింసలు పెట్టుకోండి**
- **తప్పు జరిగితే కచ్చితంగా ఎత్తి చూపుతాం**
- **మాట్లాడేముందు అన్నీ ఆలోచించి, రిస్క్ తీసుకునే మాట్లాడతాను.**
- **కేసులకు, విచారణలకు భయపడేవాడిని కాదు**
- **జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి**
- **జగన్ పోవాలి... ఎన్డీఏ ప్రభుత్వం రావాలి**
- **నేను ఢిల్లీ వెళ్లింది కేసుల మాఫీ కోసమో... అప్పుల కోసమో కాదు**
- **ఢిల్లీ పర్యటన రాష్ట్రానికి సత్ఫలితాలను ఇస్తుంది**
- **రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం కీలక నిర్ణయం ఉంటుంది.**
- **జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్**



**మంగళగిరి, (జనస్వరం) :** "జగన్.. నీ ఇష్టం... పై అంటే సై తేల్చుకుందాం. దేనికైనా నేను రెడీ. వాలంటీర్ అనే జగన్ సమాంతర వ్యవస్థపై నేను సూటిగా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా విచారణకు సిద్ధంగా ఉండాలని ప్రత్యేక జీవో ఇచ్చావ్. ఇదే నీ ప్రభుత్వ పతనానికి మొదటి మెట్టు... ఈ ప్రభుత్వాన్ని కిందకు లాగేది ఇదేనని గుర్తుంచుకోవాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌ని హెచ్చరించారు. నేను ఏదైనా విషయం గురించి మాట్లాడితే ఎలాంటి సమాచారం లేకుండా మాట్లాడను.. అన్ని రకాలుగా ఆలోచించిన తర్వాతే మాట్లాడతాను అన్నారు. ఎటు వైపు నుంచైనా రిస్క్ తీసుకోవడానికి సిద్ధపడే ప్రజల ముందు నిజాలు బయటపెడతానని చెప్పారు. జైలుకెళ్లడానికైనా... దెబ్బలు తినడానికైనా సిద్ధమని ప్రకటించారు. అరెస్టు చేసుకోండి.. చిత్రహింసలు పెట్టుకోండి తప్పు జరిగితే కచ్చితంగా ఎత్తి చూపుతామని సవాల్ విసిరారు. కేసులకు, విచారణలకు భయపడేవాడిని కాదు. అది ఎవరి గురించి అయినా, ఏ సమాంతర వ్యవస్థ గురించి అయినా నేను చెప్పాలనుకున్నది చెబుతానని స్పష్టం చేశారు. విశాఖపట్నం జిల్లా వైసీపీ మాజీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను ప్రజా పోరాటంలో జైలుకు వెళ్లడానికి అయినా, దెబ్బతినడానికి అయినా సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చాను, జగన్ గుర్తు పెట్టుకో... నీకు నీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. నా దృష్టి మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, అభ్యున్నతి మీదనే ఉంటుంది. 21వ శతాబ్ధంలో ప్రజల వ్యక్తిగత సమాచారం అనేది అత్యంత కీలకమని బ్రిటీషు సాంకేతిక నిపుణుడు హంబీ అంటారు. ప్రజల డేటా అనేది క్రూడాయిల్ కంటే విలువైనదని చెబుతారు.

**హత్యలు చేసినవారిని కాపాడుతున్నారు.**

వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లు అనే సమాంతర వ్యవస్థను నడుపుతూ ప్రజల వ్యక్తిగత డేటాను సేకరించి ఏం చేస్తోంది..? ఎవరికి ఇస్తోంది..?. అనేదే నా ప్రాథమిక ప్రశ్న. ఆ డేటా పక్కదారి పడితే ఏ జరుగుతుంది అనేది నా ఆవేదన. వాలంటీర్ల పేరుతో సమాంతర వ్యవస్థ నడుపుతున్న వ్యక్తి నా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, నన్ను విచారణ చేయడానికి నోటీసులు, జీవోలు పంపితే బెదిరిపోయేవాడిని కాదు. మరిన్ని ప్రశ్నలు ఎదుర్కోవడానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. ఇక నుంచి ఇంకా బలమైన ప్రశ్నలు మీకు ఎదురుకాబోతున్నాయి. మీ అక్రమ మైనింగ్ మీద, మీ దోపిడీల మీద, మీ విధానాల మీద నేను ప్రశ్నిస్తూనే ఉంటాను. తప్పు ఎక్కడ జరిగిందో ఎత్తి చూపుతూనే ఉంటాను. న్యాయం కోసం మాట్లాడితే నోటీసులు వస్తున్నాయి. హత్యలు చేసిన వారిని ఎలా కాపాడుతున్నారో చూస్తూనే ఉన్నాం.

**వాలంటీరు వ్యవస్థకు జవాబుదారీ ఎవరు..?**

ఎనిమిదేళ్ళ పసిపాపపై అత్యాచారం చేసిన వాలంటీరు దుశ్చర్యను ఎవరికి చెప్పుకోవాలి..? ఇంట్లోనే నాటు సారా కాసే వాలంటీరు నేరాన్ని ఎవరితో మొరపెట్టుకోవాలి..? ఏ వ్యవస్థకు అయినా జవాబుదారీతనం ఉంటుంది. ఈ వాలంటీరు వ్యవస్థకు జవాబుదారీ ఎవరు..? చాలంటీర్లు చేసే తప్పులకు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి. ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుంటారా లేక ఎమ్మెల్యేలా? వైసీపీ నాయకులు బాధ్యత వహిస్తారా అనేది ప్రజలకు వివరించాలి. అసలు జవాబుదారీతనం లేని వ్యవస్థను ఎందుకు తయారు చేశారో వివరించాలి. రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థకు, లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందించే సంస్థకే భారత రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లు అధ్యక్షులుగా ఉంటారు. మరి ఇంటింటికి వచ్చి కీలకమైన వ్యక్తిగత డేటాను తీసుకెళ్తున్న వాలంటీర్లకు ఎవరు జవాబుదారీ అని నేను అడిగాను..? దానిలో తప్పేముంది..? దీనికి సమాధానం చెప్పాలి.

**అధికారికంగా కొంత... అనధికారికంగా అంతా చౌర్యమే.**

వాలంటీర్లు సేకరిస్తున్న 23 అంశాల ప్రాతిపదికల మాత్రమే సమాచారం బయటకు వెళ్తుందనుకుంటే పొరపాటే. అధికారికంగా 23 అంశాల వారిగా వాలంటీర్లు సమాచారం సేకరిస్తుంటే, అనధికారికంగా ప్రజల వ్యక్తిగత విషయాలన్నీ వారు తెలుసుకుంటున్నారు. వారి పరిధిలోని ఇళ్లలోకి చాలా డీప్ గా వెళ్తున్నారు..? ఏం చేస్తున్నారు..? వారి కుటుంబ పరిస్థితులు ఏంటి అన్న ప్రతి విషయాన్ని అనధికారికంగా తెలుసుకుంటున్నారు. అలా తెలుసుకుంటున్న, తీసుకుంటున్న డేటా ఎక్కడికి, ఎవరి వద్దకు వెళ్లిందన్నదే అసలైన ప్రమాదానికి కారణం.. హైదరబాద్ నానక్ రాంగూడలోని ఎఫ్ఏ కంపెనీకి ఎందుకు ఈ డేటా వెళ్లింది..? గత నాలుగున్నర ఏళ్లలో చాలంటీర్లు సేకరించిన డేటాను మూడు ప్రైవేటు కంపెనీలకు మార్చారు. దాని వెనుక ఉన్న వైసీపీ నాయకులు... ప్రజాప్రతినిధులు ఎవరు అనేది ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ప్రజల డేటాను తీసుకుంటున్నారు కాబట్టి.. పూర్తి వివరాలను ప్రజలకే తెలియజేయాలి. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోనూ చర్చించాం. డేటా చౌర్యం గురించి ఆయన ఆందోళన చెందారు. అది ఎంత పెద్ద నేరమో వివరించారు.

**చేయకూడని పనులు వాలంటీర్లతో చేయిస్తున్నారు.**

వాలంటీర్లకు తెలిసోతెలియకో ప్రభుత్వం చేయిస్తున్న నేరంలో ఇరుక్కుపోతున్నారు. ర కేసులో చిక్కుకుంటున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనూ జరిగిన తప్పుల్లో సైతం- మా వెనక పెద్ద వ్యక్తి మద్దతు ఉందని అప్పటి సివిల్ సర్వీసు అధికారులు తప్పులు చేశారు. ఆ అధికారులను ఆ తప్పులు తర్వాత వెంటాడాయి. తప్పులు చేస్తే వ్యక్తిగత మద్దతు ఉన్నా తప్పించుకోవడం. కుదరదు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి కన్నా వ్యవస్థ గొప్పది. చుట్టరికం కన్నా, చట్టాలు గొప్పవి. ఇప్పుడు కూడా వాలంటీర్లతో వైసీపీ ప్రభుత్వం చేయకూడని తప్పులు చేయిస్తోంది. కేవలం రూ.5 వేల వేతనం ఇచ్చి నేరంలోకి లాగుతోంది. తెలిసో తెలియకో వాలంటీర్లు ఇరుక్కుపోతే కనీసం వారిని వైసీపీ నాయకులు తర్వాత పట్టించుకోరు. అసలు ప్రతి నెలా రూ.5 వేల గౌరవవేతనం ఇస్తున్న వాలంటీర్లు ఎలా స్వచ్ఛంద సేవకులు అవుతారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

**అమిత్ షాతో సమావేశం.. రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శనం**

రెండు రోజుల ఢిల్లీ పర్యటన అద్భుతంగా సాగింది. పెద్దలు అమిత్ షాతో సమావేశం చక్కగా సాగింది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మీద, పూర్తిస్థాయిలో రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై చర్చించాం. ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం బలమైన నిర్ణయం: త్వరలోనే ఉంటుంది. దీనిపై ఓ స్పష్టమైన విధాన నిర్ణయం వస్తుంది. ఇది కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాలా మేలు చేసేలా ఉంటుంది. ప్రతిసారీ నేను ఢిల్లీ వెళ్లేటపుడు నాకు అపాయింట్ మెంట్ రాలేదని, ఎవరూ కలవలేదని చెప్పినా నేను పెద్దగా పట్టించుకోను. నాకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉన్న భావజాల సంబంధం రాజకీయాలకు అతీతమైంది. 140 కోట్ల మంది భారతీయుల బాగు కోసం నిరంతరం ఆలోచించాల్సిన ప్రధానమంత్రి అవసరం అయితే నన్ను పిలిపించుకొని మాట్లాడతారు.. ఆయనకు ఆ హక్కు, స్వేచ్ఛ ఉన్నాయి. అంతేగాని ప్రతి విషయాన్ని నేను ప్రధానమంత్రి వద్దకు వెళ్లి ప్రస్తావించి, ఆయన విలువైన సమయాన్ని నా కోసం వెచ్చించేలా చేయాలని అనుకోను. నాకు బీజేపీ జాతీయ నాయకులతోనూ, ప్రధాని మోదీతో ఉన్న

**వివరాలు 4 లో ...**

# లండన్ చేరుకున్న నాగబాబు



**ఘనస్వాగతం పలికిన ఎన్.ఆర్.ఐ. జనసేన శ్రేణులు**

**మంగళగిరి, (జనస్వరం) :** యూరప్ పర్యటనలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు లండన్ చేరుకున్నారు. ఎన్.ఆర్.ఐ. జనసేన యూరప్ విభాగం ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఎస్ఐ విభాగానికి చెందిన ముఖ్య జనసైనికులు, వీర మహిళలతో సమావేశమయ్యారు. శనివారం సౌత్ హారోలో యూకే కు చెందిన జనసైనికులు, వీరమహిళల ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. 10 రోజుల పాటు సాగే ఈ పర్యటనలో యూకేతో పాటు ఐర్లాండ్, నెదర్లాండ్స్, జర్మనీ తదితర దేశాల్లోని ఎన్.ఆర్.ఐ. జనసైనికులతో నాగబాబు మమేకమవుతారు. పార్టీ బలోపేతం, ప్రవాస భారతీయులను పార్టీకి మరింత అనుసంధానం చేసే దిశగా నాగబాబు పర్యటన సాగుతుంది. పార్టీ ఆస్ట్రేలియా కన్వీనర్ శశిధర్ కొలికొండ పాల్గొన్నారు.



# వైసీపీకి ఇ"సుఖ" రాబడి!

**- విధానాలు మార్చి.. ప్రజలను ఏమార్చి**
**- మొదటి నుంచి ఇసుక విషయంలో తప్పటడుగులే**
**- అనధికారికంగా ఇసుక నిర్వహణ అంతా వైసీపీ నేతలదే**
**- ధరల్లో వ్యత్యాసం మతలబేమిటో....**

పాలనలో నాలుగేళ్లు పూర్తవుతున్నా ఇసుక కష్టాలను తీర్చడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇష్టానుసారం తీసుకొచ్చిన ఇసుక విధానాలు నిర్మాణ రంగాన్ని నిలువునా నాశనం చేస్తున్నాయి. పేరుకు మాత్రమే నిర్వహణ సంస్థలు తప్ప... మొత్తం వ్యవహారం చూసుకునేది వైసీపీ నాయకులే. అనైతికతకు కేంద్రంగా మారిన ఇసుక పంపిణీ వ్యవహారం భవన నిర్మాణ కార్మికుల భృతిని దెబ్బతీస్తోంది. ఇసుక ధరల దెబ్బకు నిర్మాణాలు మందగించడంతో పనుల్లేక కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.

– ఇసుక పంపిణీ విధానంలో వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ మొదటి నుంచి లోపభూయిష్టంగానే ఉన్నాయి. అధికారం చేపట్టిన తర్వాత జగన్ సర్కారు ఇసుక అందకుండా చేసింది. సుమారు 4 నెలల పాటు ఇసుక తవ్వకాలు నిలిపివేసింది. దాంతో రాష్ట్రమంతా 2019 సంవత్సరంలో ఇసుక సమస్య తీవ్రమయ్యింది.

– ఇసుక సమస్య పరిష్కరించాలంటూ నిర్మాణ రంగ కార్మికులు రోడ్డెక్కారు. ఇసుక కొరతతో నిర్మాణాలు నిలిచిపోయి, కార్మికులు ఉపాధి కూడా కోల్పోయారు. అయినా ఇసుక వెతలను ప్రభుత్వం పట్టించుకోలేదు. భృతి కోల్పోయి కొందరు కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా వైసీపీ ప్రభుత్వానికి పట్టలేదు. వరదల మూలంగానే ఇసుక కొరత అంటూ సాకులు చెప్పుకొచ్చింది.

**ఇసుక విధానం - 1**

– 2019 సెప్టెంబర్ 5న వైసీపీ ప్రభుత్వం ఇసుక తవ్వకాలకు కొత్త విధానం తీసుకొచ్చింది. దాని ప్రకారం ఇసుక కావాల్సిన వారు ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటి నిర్మాణం చేస్తున్నట్టు దానికి సంబంధిత పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం కావాల్సినంత ఇసుకకి బ్యాంకులో చలానా కట్టాలి. దానిని తీసుకెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో సమర్పిస్తే ఇసుక ర్యాంపు కేటాయిస్తారు.

– ప్రభుత్వం కేటాయించిన స్టాక్ పాయింట్ నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనంలో ఇసుక డెలివరీ అయ్యేది. ఇసుక కూడా ప్రభుత్వం ఏది పంపిస్తే అది సరఫరా అవుతుంది. నాణ్యతతో సంబంధం ఉండదు. ఇదంతా చాలా పెద్ద ప్రక్రియ కావడం, అదే సమయంలో ఆన్ లైన్ ఇసుక బుకింగ్స్‌ని కొందరు హైజాక్ చేయడం, ఇసుక సరఫరాకి ఎక్కువ సమయం తీసుకోవడంతో ఇసుక దళారుల రాజ్యం మొదలైంది.

– పంపిణీ చేస్తున్న ఇసుక నాణ్యతలోనూ అనేక అనుమానాలు వచ్చాయి. ఏకంగా మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటికే మొదట కోరుకున్న ఇసుక కాకుండా, పునాదుల్లో నింపే ఇసుకను తీసుకురావడం అప్పట్లో ఇసుక రవాణాలో డొల్లతనాన్ని బయటపెట్టింది. దీనిపై ఆరోపణలు తీవ్రం కావడంతో మంత్రి వర్గ ఉపసంఘం మరోసారి ఇసుక విధానంలో మార్పులు తీసుకొచ్చింది.

**ఇసుక విధానం - 2**

– 2019లోనే అక్టోబరులో వైసీపీ ప్రభుత్వం రెండో విధానాన్ని తీసుకొచ్చింది. మొదటి విధానంలో పూర్తిస్థాయి వ్యతిరేకత రావడంతో పాటు, ప్రజాగ్రహం మిన్నంటడంతో వెంటనే దానిని సవరించారు. ఆఫ్‌లైన్‌లో కూడా ఇసుక కొనుగోలు, సొంత వాహనంలో తరలింపునకు అంగీకరిస్తూ ఇసుక విధానాన్ని మార్చింది. గ్రామ సచివాలయంలో అనుమతి తీసుకుని స్థానిక అవసరాలకు సామాన్యులు ఎడ్లబళ్లు, ట్రాక్టర్ల మీద ఉచితంగా కూడా ఇసుక తరలించుకోవచ్చని ప్రకటించింది. ప్రతి ఇసుక రీచ్ వద్ద 40 వరకు వాహనాలు అందుబాటులో ఉంటాయని చెప్పిన ప్రభుత్వం, ఏవైనా అక్రమాలు ఉంటే దానికి సంబంధించి 14500 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయవచ్చని పేర్కొంది. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పింది.

– ఇది ఇసుక మాఫియాకు వరంగా మారింది. వైసీపీ నాయకులు, అనుచరుల దాష్టీకాలకు ఈ విధానం ద్వారాలు తెరిచింది. ఉచిత ఇసుక నిర్మాణదారులకు ఏ మాత్రం ఉపయోగపడలేదు సరికదా కొత్త కష్టాలు తెచ్చింది. ఇసుక నిల్వలు వెంటనే అయిపోవడం, అలాగే ఇసుకను వేర్వేరు ప్రాంతాల్లో దాచే అరాచకం ఎక్కువైంది. దీంతో ఇసుక కష్టాలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

**ఇసుక విధానం - 3**

– ఇసుక విధానం పూర్తిగా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇసుక తవ్వకాలు, నిల్వ, అమ్మకాలు చూసుకునేలా రెండు సంవత్సరాల కాలానికి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ సంస్థకు అనుమతి మంజూరు చేసింది. ఆన్‌లైన్‌లో టెండర్లు స్వీకరించి, జేపీ గ్రూప్ సంస్థను ఎంపిక చేశామని ప్రభుత్వం చెప్పింది.

– రాష్ట్రంలోని 13 జిల్లాలను 3 జోన్లుగా విడదీసి టెండర్లు పిలిచారు. రూ.477.5 కోట్లు, రూ.745.7 కోట్లు, రూ.305.60 కోట్లుగా టెండర్ ఖరారు చేసి, రాష్ట్రంలోని మూడు ప్యాకేజీలను జేపీ కంపెనీకి కేటాయించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు జోన్–1గా, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు జోన్–2గా, నెల్లూరు, రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలు కలిపి జోన్–3గా విభజించారు. మొత్తం 471 రీచ్ ల నిర్వహణ చూసుకునేలా టెండరు ఖరారు చేశారు.

## ఎడిటోరియల్

– ఈ టెండరు ఖరారులోనే ప్రభుత్వం గోల్ మాల్ చేసింది. నష్టాల్లో ఉన్న జేపీ గ్రూపునకు టెండరు కేటాయించి, మొత్తం సారథ్య బాధ్యతలను వైసీపీ నాయకులు తీసుకున్నారు. ప్రైవేటు సంస్థ ముసుగులో ఇసుక ధర అమాంతం పెరిగింది. ఇక రీచ్ లలోనే కాకుండా ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు పెరిగిపోయాయి. జేపీ వెంచర్స్ సంస్థ తర్వాత టెండర్లను ఇష్టానుసారం సబ్ లీజులకు ఇవ్వడం పెద్ద వివాదం అయింది. రీచ్ దగ్గర మెట్రిక్ టన్నుకు కొనుగోలుదారులు రూ.475 చెల్లించగానే అందులో రూ.375 నేరుగా ప్రభుత్వ ఖజానాకు చేరుతుందని, తద్వారా టన్ను రూ.475 చొప్పున ఏడాదికి 2లక్షల టన్నుల ఇసుక సరఫరా చేస్తే రూ.950 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఇదంతా జరగడం మాట అటుంచితే టన్ను ఇసుక ధర రెండు రెట్లు పెరిగింది.

**ఇసుక ధరలు చూసి బెంబేలు**

జేపీ వెంచర్స్ సబ్ కాంట్రాక్టు సంస్థ టర్న్ కీ ప్రస్తుతం ఇసుక వ్యవహారాలు చూసుకుంటోంది. టర్న్ కీ పేరుకే అయినా... అన్నీ నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ నేతలు, అనుచరులదే హవా. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మడం మానేశారు. అలాగే నాణ్యత ప్రకారం ధరలను నిర్ణయించి అమ్ముతుండటంతో బాగా తేడాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గానికి, నియోజకవర్గానికి మధ్య ఇసుక ధరల్లో భారీగా తేడాలు ఉండటం ఇప్పుడు ఇసుక విధానంలో లోపాలను బయటపెడుతోంది. ఒక్కో చోట టన్ను ఇసుక రూ.600కు దొరుకుతుంటే, దానిపక్కనే ఉన్న మరో నియోజకవర్గంలో రూ.850లకు దొరుకుతోంది. ఈ వ్యత్యాసం ఎవరికీ అర్థం కావడం లేదు.

– నియోజకవర్గాల్లో అన్నీచోట్ల నిల్వ కేంద్రాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నా, అవి క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే నిల్వ కేంద్రాలు ఉండటం విశేషం. బహిరంగంగా ప్రభుత్వమే వైసీపీ నేతలను ప్రోత్సహించి, ఇసుక బాధ్యతలను అప్పగించడంతో వైసీపీ ఇసుక విధానాలన్నీ పేదలను కొట్టి, వైసీపీ పెద్దలకు పెట్టి అనే చందానే కొనసాగుతున్నాయనే విషయం తేటతెల్లమైంది.

Source : Janasena Asthra



# జగన్.. నీ భాగోతాలన్నీ బయటపెడతాం



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై సీఎం జగన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇంట్లో ఆడవారిపై, ఆయన పెళ్ళిళ్ళ పై మాట్లాడుతున్న సీఎం జగన్ రెడ్డి ముందుగా ఆయన ఇంటిని చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. సీఎం జగన్ కుటుంబంలోనే బహుభార్యత్వాలు, బహు భర్తలు ఉండే వారు ఉన్నారని గుర్తుచేశారు. తల్లినీ, చెల్లినీ గెంటేసిన చరిత్ర సీఎం జగన్ కుటుంబానిది అని అన్నారు. పవన్ కళ్యాణ్ విడాకులు పొంది మరలా వివాహం చేసుకుని చట్టబద్ధమైన జీవితాన్నే గడుపుతున్నారని, సీఎం జగన్ లాగా బెంగళూరు బంగ్లాలో భాగోతాలు నడపలేదని దుయ్యబట్టారు. సీఎం జగన్ బెంగళూరు భాగోతాలను లోడుతున్న కర్ణాటక కాంగ్రెస్ నేతకు వంద కోట్లు పంపడం వాస్తవం కాదా అని ఆరోపించారు. వైఎస్ఆర్ హెలికాప్టర్ ప్రమాదానికి గురై చనిపోయిన సందర్భంలో జగన్ ఒకటిన్నర రోజు పాటు క్రూజ్ బోట్ లో ఎవరితో గడిపారో ప్రపంచం మొత్తానికి తెలుసని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ జీవితం తెరచిన పుస్తకమని, సీఎం జగన్ లాగా అతుకుల బొంత కాదన్నారు. గంభీరంగా ఉన్నట్టు నటించే ఏనుగుకి నిద్రలో కలలో సింహం కనపడగానే ఉలిక్కిపడి లేచినట్లు సీఎం జగన్ పవన్ కళ్యాణ్‌ని తలచుకోగానే ఉలిక్కిపడుతున్నారని, వారాహి విజయయాత్రలో పవన్ కళ్యాణ్‌కి ప్రజలు బ్రహ్మరథం పట్టడం సీఎం జగన్ జీర్ణించుకోలేకపోతున్నార న్నారు. అమ్మ ఒడి అంటూ పిల్లల మధ్య కు వెళ్లి అడల్ట్ సర్టిఫికేట్ మాటలను సీఎం జగన్ మాట్లాడారని, ఇప్పుడు నేతన్న నేస్తం అంటూ నేతన్నలను గాలికి వదిలేసి పవన్ కళ్యాణ్‌ని స్మరించారన్నారు. వాలంటీర్ల విష యంలో పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ప్రశ్నలకు జవా బు చెప్పే స్థితిలో సీఎం జగన్ లేరు కాబట్టే ఇలా ంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లకు ప్రభు త్వ పరంగా ఒక వ్యవస్థ అంటూ ఎక్కడ ఉందని, ఆ వ్యవస్థకు బాస్ ఎవరని ప్రశ్నించారు. వారు సేక రించే డేటానని ఎఫ్ఓఏ అనే ప్రైవేటు కంపెనీ ఎవరికి ధారాదత్తం చేస్తోందని నిలదీశారు. వాలం టీర్లు సేకరించే డేటా ప్రక్కదారి పట్టకుంటే, చోరీకి గురికాకుండా ఉంటే మరి రాష్ట్రంలో డేటాకి సం బంధించిన సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఇటీవల నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ప్రజల వేలిముద్రల డేటాని దొంగిలించిన వారు 70 లక్షల రూపాయలని ప్రజల బ్యాంకు అకౌంట్లలో నుండి కాజేశారని చెప్పింది. వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సీఎం జగన్ కి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రశ్నలకు ధీటుగా సమాధానం చెప్పాలి కానీ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడడం కాదని, పదే పదే సీఎం జగన్ ఇలాంటి తరహా విధానానికే వెళ్తే తాము కూడా పంథా మార్చుకుని వారి భాగోతాలన్నీ బట్టబయలు చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏటూరి రవి, హేమంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

- మీ కుటుంబంలోనే బహుభార్యత్వాలు, బహు భర్తలు
- తల్లినీ, చెల్లిని గెంటేసిన చరిత్ర మీది
- పవన్ కళ్యాణ్ చట్టబద్ధమైన జీవితాన్నే గడుపుతున్నారు
- మీలా బెంగళూరు బంగ్లాలో భాగోతాలు నడపలేదు
- మీ బెంగళూరు భాగోతాలను లోడుతున్న కర్ణాటక కాంగ్రెస్ నేతకు మీరు వంద కోట్లు పంపలేదా?
- వైఎస్ఆర్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైన సమయంలో క్రూజ్ బోట్ లో మీరు ఎవరితో ఉన్నారో, ఏమి చేస్తూ ఉన్నారో ప్రపంచం మొత్తానికి తెలుసు
- పవన్ కళ్యాణ్ జీవితం తెరచిన పుస్తకం.. మీలాగా అతుకుల బొంత కాదు..
- గంభీరంగా ఉన్నట్టు కనిపించే ఏనుగుకి కలలో సింహం వస్తే ఉలిక్కిపడి లేసినట్లు మీరు పవన్ కళ్యాణ్‌ని తలచుకుని ఉలిక్కిపడుతున్నారు
- వాలంటీర్లకు వ్యవస్థ లేదు, వారికి బాస్ ఎవరు చెప్పండి
- వాలంటీర్లు సేకరించే డేటా ఎఫ్ఓఏ అనే సంస్థకు ఎందుకు వెళ్తుంది, వారు ఆ డేటాతో ఏమి చేస్తున్నారు
- డేటా దుర్వినియోగం కాకపోతే నెల్లూరు ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి మరీ వేలిముద్రలతో 70 లక్షలు నొక్కేసారని ఎలా చెప్తారు
- సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

# చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక పశ్చిమ నియోజకవర్గం నెహ్రూ బొమ్మ సెంటర్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఆదివారం చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఆదివారం నుండి చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్, స్టార్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నారు. రోజుకు వెయ్యి మందికి ఈ క్యాంప్ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఆదివారం విశాఖపట్నం లో ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజక వర్గం చిరంజీవి యువత ఆర్గనైజర్ పులిచేరి రమేష్ బాబు ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఊర్లో రోజుకి 1000 మందికి టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి వారు ఆర్థికంగా స్థిరపడిన దగ్గరనుంచి అనేక ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. యముడికి మొగుడు చిత్రం శత దినోత్సవ వేడుకల సమయంలో నెల్లూరులో అకాల వర్షాలకు పత్తి పంట నష్టపోయిన రైతులకు ఆ వేడుకల్లో ఒక్కొక్క రైతుకు 15000 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నారని తెలిపారు. ఆ తర్వాత చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ స్థాపించి చూపు కోల్పోయిన అంధులకు చూపును ప్రసాదించడంలో తన వంతు కృషి చేసారని తెలిపారు. రక్తం లేక ఇబ్బంది పడుతున్న వారికి, ప్రమాద సమయంలో రక్తం అవసరమైన వారికి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదానం చేస్తూ 24 గంటలు బాధితులకు రక్తాన్ని అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు బ్లడ్ బ్యాంక్ ద్వారా నిత్యం జరుగుతున్నాయని, అలాగే కోవిడ్ వైరస్ విజృంభిస్తున్న సమయంలో ఆక్సిజన్ అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లోనే కచ్చితంగా ఆక్సిజన్ సకాలంలో అందించి ప్రాణాలు పోకుండా నిలపడంలో తన వంతు సాయం చేసారని కొనియాడారు. అలాగే క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే గురించే ఉచిత టెస్టులను ఆదివారం విశాఖపట్నం నుండి ప్రారంభించారు. వేల రూపాయలు ఉండే ఈ టెస్టులను చిరంజీవి ఉచితంగా చేసే ఇంతటి మహాకార్యాన్ని చేపట్టిన చిరంజీవి చిత్రపటానికి స్థానిక చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పోలిశెట్టి శివ, చొక్కర రమణ, మెండి సురేష్, సత్యాల విజయ్, పొట్నూరి శేషు, సురాబత్తుల వెంకన్న, ఆకుల ఆనంద్, గొల్లపల్లి పవన్ కుమార్, కానుగల కుమార్, మాత ప్రసాద్, మాత మహేష్, ఎస్ దుర్గా రావు, జాబు సూరిబాబు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర రాజకీయాలన్ని
# పవన్ కళ్యాణ్ చుట్టూనే తిరుగుతున్నాయి



**విజయవాడ (జనస్వరం) :** పశ్చిమ నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతిన మహేష్ తన పార్టీ కార్యాలయం నుండి మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలన్ని పవన్ కళ్యాణ్ చుట్టే తిరుగుతున్నాయని, వారాహి యాత్ర విజయవంతం కావడం, అదేవిధంగా వాలంటీర్ వ్యవస్థలోని లోపాలను ప్రజలకు తెలియపరిచి తద్వారా ప్రజల్ని చైతన్యపరిచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే హక్కు వాలంటీర్ల వ్యవస్థకు లేదని పవన్ కళ్యాణ్, బహిర్గతం చేయడం వల్లే వైసిపి నాయకులు గాని మంత్రులు గాని స్వయంగా సీఎం జగన్ పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. ముందు జగన్ ప్రజలకు సమాధానం చెప్పుకోవాలని మీ మీద 13 సిబిఐ కేసులు ఉన్నాయని మూడు ఈడీ కేసులు ఉన్నాయి. 16 నెలలు జైలు జీవితం గడిపిన మీరు పవన్ కళ్యాణ్‌ని విమర్శలు చేస్తారా అని, అదేవిధంగా కర్ణాటక ఎన్నికల్లో ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకు డికి మీరు పెద్ద యెత్తున ముడుపులు ఇచ్చారా లేదా అని అన్నారు. ఆ ముడు పులు ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక ప్రత్యేక అధికారి చేత పంపించారా లేదా అని ఇటువంటి అంశాలు అన్నిటిని కూడా అతి త్వరలోనే పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారన్నారు. అదే విధంగా ఢిల్లీలో ఎన్డీఏ సమావేశంలో పవన్ కళ్యాణ్‌కి ఇచ్చిన ప్రాధాన్యతను చూసి వైసిపి నాయకులకి వారి ఓటమి స్పష్టంగా తెలిసిపోయిందని, వారికి వారి భవిష్యత్తు ఏంటో అర్థమైందని అందు కనే పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాగానే ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించడానికి పవన్ కళ్యాణ్ మీద వైసిపి నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్‌ని ప్రాసిక్యూట్ చేయాలని కుట్రపూరితంగా జీవో నెంబర్ 16 జారీ చేయడం జరిగిందని దీనివల్ల పవన్ కళ్యాణ్ ఎడమకాలు వెంట్రుక కూడా కదలదని అదేవిధంగా వాలంటీర్ వ్యవస్థకి చట్టబద్ధత ఉందా, వాలంటీర్ వ్యవస్థ కి హేడ్ ఎవరని రాష్ట్ర ప్రభుత్వమా లేక ఎమ్మెల్యే నా, ఎంపీనా కలెక్టర్‌నా అని పవన్ కళ్యాణ్ ప్రశ్నకు మీరు ఎందుకు సమాధానం చెప్పట్లేద న్నారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో నాగేంద్ర అనే వాలంటీర్‌ని వైసిపి నాయకుడు కొడితే ఇంతవరకు వైసీపీ నాయకులు ఎందుకు స్పందించలేదని, అదేవిధంగా ఎంతోమందికి అండగా నిలబడే పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేలితే ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు ఎవరూ కూడా మిమ్మల్ని ఉపేక్షించరని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు.

## నాలోస్వరం

# వాలంటీర్ల వ్యవస్థ - జనసేన గళం

ఒక దేశపు సంపద ఖనిజాలు కాదు నదులు కాదు, అరణ్యాలు కాదు కలల ఖనిజాలతో చేసిన యువత వారే మన భవిష్యతుకు నావికులు అని శ్రీశ్రీ గారు చెప్పిన మాటలను బట్టి ఒక దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఏంటో సుస్పష్టంగా అర్థమవుతుంది.. యువత వారి శక్తియుక్తులను ఉపయోగించుకొని, వారిలోని నైపుణ్యాలతో, నూతన ఆవిష్కరణలు చేస్తూ దేశాన్ని ప్రగతి బాటలో తీసుకువెళ్లాలి దానికి అనుగుణంగా ప్రభుత్వాలు పథకాలు రూపకల్పన చేసి వారికి అర్హతకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. అందులో భాగ ంగానే 2019 జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ వ్యవస్థను రూపొందించింది. 90% మనవాళ్లు ఉన్నారంటూ కార్యకర్తలను వాలంటీర్లులుగా నియమించుకొని గ్రామంలో ఉండే ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ అంటూ రాష్ట్రంలో సుమారు 2,50,000 మందిని (ప్రస్తుతం) నియమించి నెలకు గౌరవ వేతనం రూ.5,000 అంటే రోజుకు రూ.164.332 ఇస్తుంది. వాలంటీర్ వ్యవస్థ వల్ల సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు అని చెప్పిన ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఎందుకు సేకరిస్తుంది? – అలా సేకరించిన వ్యక్తిగత సమాచారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లు హైదరాబాద్ లోని వీఓఏ ప్రైవేట్ కంపెనీకి డేటా ఎలా? ఎందుకు ? చేరుతుంది. కొంత మంది వాలంటీర్లుగా చెలామణి అవుతూ వైసిపి నాయకులు ప్రజల వ్యక్తి గత డేటాను సేకరించి ఆధార్, పాన్ కార్డు నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్ ను సేకరించాల్సిన అవసరం "ఏమిటి? ప్రభుత్వ శాఖల మధ్య, ప్రజల మధ్య అనుసంధానంగా ఉండటానికి గోప్యత పాటించవలసిన డేటాను ఎందుకు సేకరిస్తున్నారు..? రాష్ట్రంలో ఎన్‌సీబీ (నేషనల్ క్రైమ్ బ్యూరో) వర్గాల సమాచారం మేరకు అదృశ్యమైన 30 వేల మంది పైగా మహిళలు రాష్ట్రంలో ఎలా అదృశ్యమయ్యారు? వారిలో 14,000 ఆచూకీ తెలిస్తే మిగి లిన 17000 మంది మహిళలు ఏమయ్యారు? వారి ఆచూకీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి చర్యలు చేపట్టింది.

మూడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం అంటున్న వైసిపీ ప్రభుత్వం. మాటలు వెనుక లక్షలాది మంది యువత తాము చదువుకున్న చదువుకు అర్హత కలిగిన ఉద్యోగం చేయలేకపోతున్నారు అన్న పచ్చి నిజాన్ని అంగీకరించ లేకపోవడం అనేది యువత పట్ల వారికున్న నిర్లక్ష్య వైఖరి, అవగతమవుతుంది. జగన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశత్వ విధానాన్ని ప్రశ్నిం చిన జనసేనానిపై మూడు పెళ్లిళ్లు అంటూ వ్యక్తిగత దాడులకు దిగడం చూస్తుంటే వాళ్ల అజ్ఞాన వైఖరి ప్రస్ఫుటంగ తెలుస్తుంది. అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో యువత భవిష్యత్తు గురించి సరైన విధానాలు రూపొందించలేని జగన్ రెడ్డి ప్రభుత్వం, అధికారంలోని వచ్చిన ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని వైసిపి ప్రభుత్వం విధానం చూస్తుంటే యువత పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందో అర్థమవుతుంది. చట్టబద్ధత లేని వాలంటీర్ వ్యవస్థ ఉద్యోగ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్లు సేకరిస్తున్న డేటాను వాళ్లకు తెలియకుండానే సంఘవిద్రోహక శక్తులకు అప్పగిస్తూ ఎంతో మంది యువత భవిష్యత్తును ప్రశార్థకంగా మారుస్తుంది.

మన గంప కింద కూడు మనకి అందుతుంది కదా అన్న చందాన ఆలోచించకుండా తన సామర్థ్యాలకు, అర్హతకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను కల్పించలేకపోతున్నా జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిగ్గదీసి ప్రశ్నించాలి. సంక్షేమం పేరుతో ఉచితాలకు ఆశపడి ఓటు వేయకుండా నేటి యువతరం కూడా రాజకీయాల పట్ల, వ్యవస్థల పట్ల అవగాహన ఏర్ప రచుకొని దానికి అనుగుణంగా సంక్షేమం పేరుతో ఎన్ని అప్పులు చేస్తుందో, రాష్ట్రం ఎలా అంధకారంలోకి నెట్టివేయబడుతుంది. దానివల్ల భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక ఖజానా పరిస్థితి, రాష్ట్ర ప్రజలపై దాని ప్రభావం ఎలా ఉండ బోతుందో ప్రజలకు అవగాహన కల్పించి ఓటు అనే ఆయుధంతో మన భవిష్యత్తును మనమే నిర్మించుకోవాలన్నా సంకల్పంతో, అవినీతి నిర్మూలన ధ్యేయంగా, సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సైనికుడిలా పోరాట స్ఫూర్తిని నింపుకొని ముందుకు అడుగులు వేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నవ నిర్మాణా నికి, నవ యువ శకానికి ఆహ్వానం పలుకుదాం.

– జ్యోతి
ట్విట్టర్ – @Jyothi6535

(మొదటి పేజీ తరువాయి)

### జగన్... ఎన్ని విచారణలైనా చేస్కో..
## నేను ప్రశ్నిస్తూనే ఉంటా!

సత్సంబంధాలు చాలా గొప్పగా ఉంటాయి. వారికి పవన్ కళ్యాణ్ దేనికోసం ఆలోచిస్తాడనేది తెలుసు. నా ఆలోచన ఎప్పుడూ రాష్ట్రం, దేశం కోసం ఉం టుందని. వారికి నమ్మకం. గతంలోనూ వైజాగ్‌లో ప్రధాని మోడి పిలిచినపుడు కూడా రాష్ట్ర అంశాల మీదనే చర్చ జరిగింది. నేను కేంద్ర పెద్దలను కలిసినపుడు రాష్ట్రం, దేశ ప్రయోజనం గురించి మాట్లాడతానే తప్ప... కేసులు మాఫీ కోసమో, అప్పులు కోసమో కాదు.

**జగన్ పోవాలి.. ఎన్డీఏ ప్రభుత్వం రావాలి**

నన్ను ఢిల్లీలోనూ విలేకరులు సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగారు. నేను చెప్పేదొక్కటే. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి, అప్పులు లేని ఆంధ్రను సాధించేందుకు నేను శక్తివం చన లేకుండా పనిచేస్తాను. ఎన్నికల్లో పూర్తిస్థాయిలో కష్టించి పనిచేసిన తర్వాత వచ్చిన స్థానాలు, సత్తాను బట్టి ముఖ్యమంత్రి ఎవరూ అనేది నిర్ణయం ఉంటుంది. పరివర్తన తీసుకొచ్చే రాజకీయాలు నేను చేస్తాను. ప్రజలను చైతన్య వంతం. చేసే రాజకీయాలు నా లక్ష్యం. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే నిర్ణయాలు మా వైపు నుంచి ఉం టాయి. మహిళల రక్షణకు అభయమిచ్చే అధికారం... అప్పుల నుంచి రాష్ట్రాన్ని బయ టపడేసి అధికారం... యువతకు ఉపాధి మార్గం చూపే అధికారం... ప్రజలకు అండ గా ఉండే అధికారం కోసం జనసేన పార్టీ పనిచేస్తుంది. వ్యక్తిగత ప్రయోజనాలు, అం శాల కోసం జనసేన పాలన ఉండదు. జగన్ ను ఇంటికి పంపించే రోజు దగ్గర్లోనే ఉం ది. కుదిరితే ఇంటికి పంపిద్దాం లేదూ చర్లపల్లి జైలుకు పంపిద్దాం. రాబోయే ప్రభు త్వంలో కచ్చితంగా జనసేన పార్టీ ముద్ర బలంగా ఉంటుంది.

**జగన్ పాములాంటివాడు... జాగ్రత్త**

వాలంటీర్లు తీసుకుంటున్న సమాచారం అంతా డేటా చౌర్యం కిందకు వస్తుంది. మనం ఇచ్చే వ్యక్తిగత సమాచారం కేవలం ప్రభుత్వానికి –మాత్రమే ఇవ్వాలి. ప్రభుత్వంలోనూ ఒక శాఖ తీసుకున్న వ్యక్తిగత డేటాను మరో శాఖ తీసుకోవాలంటే దానికి రాతకోతలు జరగాలి.. ఉన్నతాధికారుల ఆమోదం ఉండాలి. అలాంటివేమీ జరగకుండానే కనీసం వాలంటీర్లు వ్యక్తిగత డేటా తీసుకోవాలని ప్రభుత్వం ఏ మాత్రం జీవో కూడా విడుదల చేయకుండానే అనధికారికంగా ప్రజల సమాచారం సేకరిస్తున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం, ప్రభుత్వం వద్ద ఉండాల్సిన డేటా ప్రైవేటు వ్యక్తుల వద్దకు ఎలా... ఎందుకు వెళ్తుంది...? దీనికి సమాధానం చెప్పాలి. నేను చెప్పింది తప్పయితే నన్ను విచారణ చేయాలి. నేను కేసులకు, బెదిరింపులకు భయపడి పారిపోను. విదుర నీతి ప్రకారం... ఈ రాష్ట్రం కోసం నా ప్రాణం పణంగా పెట్టడానికి సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చాను. ఇటీవల తిరుపతి ఎస్పీని కలిసినపుడు వాలంటీర్ల గురించి చర్చ వచ్చింది. ఓ మహిళా సీఐ రాజ్యాంగం ప్రసాదించిన మానవహక్కులను హరించినపుడు మేం ఎస్పీ గారిని కలిశాం. మరి ఓ వాలంటీరు రాజ్యాంగ హక్కుల పరిధి దాటితే మేం ఎవరికి ఫిర్యాదు చేయాలి..? ఎవరికి చెప్పుకోవాలని అని అడుగుతున్నాం. ఓ వాలంటీరు కన్నీటి గాథ కారణంగానే జనవాణి కార్యక్రమం మొదలైంది. రాష్ట్రంలోని ఎన్నో సమస్యలు మా దృష్టికి వచ్చాయి. జగన్ పాము లాంటి వాడు. అవసరం అయితే తన పిల్లలను తానే తినే అనకొండ అనేది వాలంటీర్లు గుర్తుంచుకోవాలి. ఆపత్కాలంలో వెంట ఉంటాడని అమాయకంగా అనుకోవద్దు. నా రాష్ట్ర యువత, అభివృద్ధి, ఉపాధి, వ్యవసాయ ఉన్నతి మీదనే నా దృష్టి ఉంటుంది" అని అన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రసంగం ముగిసినా తరవాత గుంటూరు జిల్లా కొలకలూరుకి చెందిన వృద్ధుడు గద్దె గోపాల రావుతో మాట్లాడారు. గోపాల రావు. హుషారుగా 'హల్లో ఏపీ... అనగానే వంద లాది గొంతులు 'బైబై వైసీపీ' అని నినదించాయి.

**రాష్ట్రానికి పట్టిన గ్రహణం వైసీపీ : నాదెండ్ల మనోహర్**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "నాలుగు రోజుల ఢిల్లీ పర్యటనలో కేంద్ర నాయకత్వం, బీజేపీ పెద్దలను కలసి అనేక అంశాలపై పవన్ కళ్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు. పంచకర్ల రమేష్ బాబుని పార్టీలోకి ఆహ్వానించే కార్యక్రమం కోసం అక్కడ ఉన్న కార్యక్రమాలను కుదించుకుని హుటాహుటిన మంగళగిరి చేరుకున్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన గ్రహణం వైసీపీ. అలాంటి వైసీపీ నుంచి విముక్తి చెందే ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయండి. ప్రజల కోసం, రాష్ట్రం కోసం అంకితమవడానికి జనసేన పార్టీలోకి వచ్చిన పంచకర్ల రమేష్ బాబుకి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. రమేష్ బాబు శాసనసభకు ఎన్నికైన రెండు దఫాలు నియోజకవర్గానికి, రాష్ట్రానికి మేలు చేసేందుకు చేసిన ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఏ మాత్రం స్వార్థ చింతన లేకుండా తన ప్రాంతానికి మంచి చేయాలన్న తపనతో పని చేసిన వ్యక్తి ఆయన. ఓ కుటుంబ సభ్యుడిగా విలువలతో కూడిన జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

**నిస్వార్థ రాజకీయాలకు కేరాఫ్ పవన్ కళ్యాణ్ : పంచకర్ల రమేష్ బాబు**

పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ.. "నిస్వార్థ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పవన్ కళ్యాణ్. ఎంత మంది ఎన్ని తిట్టినా ప్రజల కోసం అన్నింటినీ దీవెనలుగా స్వీకరించి ముందుకు వెళ్తున్న వ్యక్తి. రాష్ట్రంలో గాడి తప్పిన పాలనను దారిలో పెట్టడానికి మనందరి కోసం అత్యున్నత జీవితాన్ని వదులుకుని వచ్చి మరీ మాటలు పడుతున్నారు. భావితరాల భవిష్యత్తు కోసం శ్రమించే వ్యక్తి ఆయన. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కలసి పని చేయడానికి జనసేన పార్టీలో చేరాను. ఆయనతో కలిసి పని చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పని చేస్తా"నని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, పార్టీ నేతలు అంగ దుర్గా ప్రశాంతి, సీవీఎస్ఎన్ రాజు, నయుట్ కమల్, గాదె వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దెబ్బకు జగన్ చెత్త చెత్తగా మాట్లాడుతున్నారు

**ఆత్మకూరు (జనస్వరం) :** వెంకటగిరిలో నేతన్న నేస్తం కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేయడాన్ని, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే దమ్ము ధైర్యం లేకపోవడం వల్లే జగన్ చెత్త చెత్తగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మా జనసేనాని పవన్ కళ్యాణ్ అడిగిన ప్రశ్నలను ఆత్మకూరు జనసేన పార్టీ తరపున మేము అడుగుతున్నాము. దమ్ముంటే సమాధానం చెప్పగలరా?

1) వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అంతా హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని ఎఫ్.ఓ.ఏ అనే కంపెనీలో ఎందుకు ఉంది? ఆ కంపెనీ ఎవరిది? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డికి ఉన్నాయా?

2) వాలంటీర్లలో కొంతమంది మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు చేయడం, వేధింపులకు గురిచేయడం, వివాహితుల కాపురాలు కూల్చడం నిజం కాదా? వీరి వేధింపులకు అత్యాచారాలకు ఎవరు బాధ్యత వహిస్తారో జగన్ రెడ్డి చెప్పగలరా?

3) వాలంటీర్లు ద్వారా సేకరిస్తున్న డేటా దుర్వినియోగం అవుతుంటే ఏ అధికారి? ఏ మంత్రి?



భాధ్యత తీసుకుంటారు.

4) ప్రతి వ్యక్తి ఆధార్, బ్యాంక్ వివరాలు నుంచి సోషల్ మీడియా అకౌంట్ వివరాలు ఎవరు ఎక్కడికి, ఎప్పుడు ఏ పని మీద వెళ్తున్నారు, ఒంటరి మహిళలు, యువతుల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు సేకరిస్తున్న మాట నిజం కాదా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే బాధ్యత మీకు లేదా?

5) మహిళలు, యువతుల వివరాలు ఏ ఉద్దేశంతో తీసుకుంటున్నారో చెప్పగలరా?

6) వాలంటీర్లకు ఐడి కార్డులు కూడా లేవు అనేది వాస్తవం కాదా?

7) రాష్ట్రంలో మహిళలు అదృశ్యం అవుతున్న, సీరియస్ విషయాన్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఈ విషయాన్ని మరుగున పెట్టేందుకే చెత్త మాటలు మాట్లాడుతున్నారు.

8) ప్రశ్నిస్తే వ్యక్తిగత జీవితం గురించి అవాకులు, చవాకులు పేలుతున్న జగన్ గురించి, మేము మా జనసేన పార్టీ తరపున మాట్లాడగలం.

9)తండ్రి చనిపోయినప్పుడు జగన్ ఎక్కడ, ఎవరి దగ్గర ఉన్నాడు? కలకత్తాలో ఉన్న మాట వాస్తవమా.. కాదా? అప్పుడు ఆయన ఎవరితో ఏ ట్రైప్ మీటింగ్‌లో ఉన్నాడు.

10) బెంగళూరు ప్యాలెస్ లో చేసిన అరాచకాలు చిట్టా అందరికీ తెలుసు.

11) అక్కడి రాసలీల గురించి, వైసిపి మంత్రుల గంట, అరగంట వ్యవహారాలు, ఇటువంటి అరాచకాలు బయటకు వస్తాయని ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో ఆ రాష్ట్ర కీలక కాంగ్రెస్ నాయకుడికి ఎన్నికలకు, ఎన్ని వందల కోట్లు పంపించారు. ఆ డబ్బులు తీసుకెళ్లే బాధ్యతను, ఏ ఉన్నతాధికారికి అప్పగించారో త్వరలో బయటపెడతాం.

12) మీ ఇళ్లలో ఉన్న వారి అక్రమ సంబంధాలు, వాటి నేపథ్యంలో నేరాలు కూడా కడప జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారు.

13) తల్లిని, చెల్లిని బయటికి గెంటేసిన వ్యక్తి కూడా నీతులు చెబుతున్నాడు.

14) జగన్.. నీ లాగా మేము కూడా దిగజారి నీచంగా మాట్లాడగలము. కానీ మాకు సంస్కారం ఉంది అందుకే హద్దుల్లో ఉండి మాట్లాడుతున్నాం. నీ ఓటమి, నీ కళ్ళ ముందు కనిపిస్తోంది. అందుకే సంధి ప్రేలాపనలు పేలుతున్నావు అని, నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## చెత్త ముఖ్యమంత్రి జగన్.. అసమర్ధ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి..

**గంగాధర నెల్లూరు (అనంతపురం) :** ఎస్ఆర్ పురం మండల కేంద్రం, జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులు సమావేశం జరిగింది. వెంకటగిరిలో నేతన్న నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. దీనిపై డాక్టర్ యుగంధర్ పొన్న స్పందిస్తూ పవన్ కల్యాణ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే దమ్ము ధైర్యం లేకపోవడం వల్లే జగన్ చెత్తచెత్తగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త ముఖ్యమంత్రి జగన్ అని, అసమర్ధ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అని తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు మా అధ్యక్షులు ప్రశ్నించినది ఏమిటి.. వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అంతా హైదరాబాద్ నానక్ రామ్ గూడలోని ఎఫ్.ఓ.ఏ. అనే కంపెనీలో ఎందుకు ఉంది? ఆ కంపెనీ ఎవరిది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవా? అని అడిగారు. వాలంటీర్లలో కొంతమంది, మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు చేయడం, వేధింపులకు గురి చేయడం, వివాహితల కాపురాలు కూల్చడం నిజం కాదా? అని వీరి వేధింపులకు, అత్యాచారాలకు బాధ్యులు ఎవరు? అని అడిగారు. వాలంటీర్ల ద్వారా సేకరిస్తున్న డేటా దుర్వినియోగం అవుతుంటే ఏ అధికారి? ఏ మంత్రి బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. వ్యక్తి ఆధార్, బ్యాంక్ వివరాల నుంచి సోషల్ మీడియా అకౌంట్ వివరాలు,



ఎవరు ఎక్కడికి, ఎప్పుడు ఏ పని మీద వెళ్తున్నారు, అవివాహిత మహిళలు, ఒంటరి మహిళలు యువతుల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు సేకరిస్తున్న మాట నిజం కాదా? అని అడిగారు. మహిళలు, యువతుల వివరాలు ఏ ఉద్దేశంతో తీసుకొంటున్నారు? వాలంటీర్లకు ఐడీ కార్డులు కూడా లేవు అనేది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలు అదృశ్యం అవుతున్న సీరియస్ విషయాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఆ విషయాన్ని మరుగునపెట్టేందుకే చెత్త మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరీష్, అవినాష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ అన్నామలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్ర మౌళి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం మండల కార్యదర్శి చిరంజీవి, ఎస్ఆర్ పురం మండల కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని చండీయాగం

**మాడుగుల (జనస్వరం) :** మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని మాడుగుల నియోజకవర్గ నాయకులు, మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ కుమార్ విచ్చేసి యాగంలో పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోపసానాలతో నాలుగు మండలాల్లో ఉన్న ముఖ్య నాయకులు సమక్షంలో ఈ అతి భారీ చండీయాగం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత ముఖ్యమంత్రి కావాలని మాడుగుల నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరాలని, ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాయపురెడ్డి కృష్ణ తెలియజేశారు.

# పవన్ చిత్తశుద్ధి గురించి మాట్లాడే అర్హత మేడ మల్లికార్జున్ రెడ్డికి లేదు



**రాజంపేట (జనస్వరం) :** నియోజకవర్గంలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డికి పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన ప్రశ్నించారు. అలాగే అన్నమయ్య డ్యాం తెగిపోయినప్పుడు మీ చిత్తశుద్ధి ఎక్కడికి వెళ్లింది జిల్లా కేంద్రం రానివ్వకుండా అడ్డుపడినప్పుడు మీ చిత్తశుద్ధి ఎక్కడికి వెళ్లింది మెడికల్ కాలేజీని రాజంపేటలో లేకుండా మదనపల్లికి తరలించినప్పుడు మీ చిత్త శుద్ధి ఎక్కడికి వెళ్ళింది అని మేడమల్లికార్జున్ రెడ్డిపై జనసేన పార్టీ రాజంపేట ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్లు ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, ఆకుల నరసయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, హేమంత్, రామ శ్రీనివాస్, వీర మహిళలు జండా శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీ రోడ్ కాంట్రాక్టర్ కార్పొరేటర్లకు కమిషన్లు ఇవ్వాలా?



**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ 53వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి. శ్రీనివాసరావు, కమిటీసభ్యులు, పార్టీ నాయకులు కలిసి గణపతిరావు రోడ్ పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మీడియాతో మాట్లాడుతూ గణపతిరావు రోడ్డు పరిస్థితి అద్వానంగా వుందని, గణపతిరావు రోడ్డు, కేటీ రోడ్డులో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని, నెహ్రూ బొమ్మ, కృష్ణవేణి మార్కెట్, మిలాఫ్ హోటల్ టర్నింగ్ జంక్షన్లను వేగవంతంగా పూర్తి చేయాలని, రెండు సంవత్సరాలు అయినా రోడ్డు పనులు పూర్తి కాలేదని, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, అంబులెన్సు కూడా రాని పరిస్థితి అని, ముందు చూపు లేకుండా ఇష్టానుసారం గణపతరావు రోడ్ కేటి రోడ్డు ఎత్తు లేపడం వల్ల అనేక ఇళ్లు, దుకాణాలు ముంపు గురయ్యే ప్రమాదం ఉందని, దుకాణాలు యజమానులకు ఇబ్బంది లేకుండా చూడాలని, వీఎంసీ అధికారులు మాకు అనుమతి మంజూరు చేస్తే కేటీ రోడ్ గణపతి రావు రోడ్డు నాణ్యతా ప్రమాణాలను చెక్ చేయిస్తామని, నాణ్యతా ప్రమాణాలపై గతంలో వైసీపీ నాయకులే సందేహాలను వెలిబుచ్చారని, నేడు మేము కమిషనర్‌ని నాణ్యతా ప్రమాణాలపై టెస్టింగ్ చేయాలని కోరుతున్నామని, కేటీ రోడ్డు కాంట్రాక్టర్ వద్ద ఒక కార్పొరేటర్ ఇల్లు కట్టించాలని మరో ఇద్దరు కార్పొరేటర్లు మాకు డబ్బులు ఇచ్చేయాలని అడుగుతున్నారనే సమాచారం ఉందని, రోడ్లు వేస్తే వైసిపి కార్పొరేటర్లకు లంచాలు ఇవ్వాలా అని? అంటే ఇక్కడున్న వైసీపీ నాయకులకు కాంట్రాక్టర్ లంచాలు ఇవ్వబట్టే పనులలో నాణ్యత లోపించిందని, కమిషనర్‌ని దండం పెట్టి వేడుకుంటున్నామని వైసీపీ నాయకులు చేయిస్తున్న అక్రమ నిర్మాణాలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి.శ్రీనివాసరావు, పిల్ల శ్రీకాంత్, రేకపల్లి శ్రీను, అడ్డాల సాయి, పోతిన దుర్గారావు, పోతిన యుగంధర్, రేకపల్లి కొండలరావు, కొట్టు కుమార్, బత్తి ప్రసన్న, అడ్డగిరి పుల్లారావు, పుల్లిచేరి రమేష్, ఎస్‌కే.నాగూర్, కొరగంజి వెంకటరమణ, నెమళ సంజీవరావు, హనుమాన్, గన్ను శంకర్, పులిచేరి రమేష్, నాంచారయ్య, చలమల శెట్టి శ్రీనివాసరావు, బంటుమిల్లి రాంబాబు, పల్లంటి ఆది, ఎస్.నరేష్, శ్రీనివాస్, జీ.సాయి, డీ. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట జనసైనికుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**శృంగవరపుకోట, (జనస్వరం) :** యస్ కోట మండల జనసేన నాయకులు జనసైనికులు జనసేన పార్టీ ఆఫీసులో మండల కమిటీ విషయంపై అత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో జనసేన కార్యక్రమాలు ఎలా చేపట్టాలనే విషయంపై చర్చించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్దంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు వబ్బిన సత్యనారాయణ, యస్ కోట మండలం అధ్యక్షులు కొట్యాడ రామకోటి సన్యాసి నాయుడు, ఎయిర్టెల్ సతీష్, దొగ్గ రమణ మోపడ చిన్ని, వెంకటరమణ, పేట రవి, కొత్తూరు పిల్ల పండు, కొట్టం సురేంద్ర, రేవల్లపాలెం నాయుడు, రొంగలి ఎర్నిబాబు, మరే రాజు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# లోకం మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన



**నెల్లిమర్ల (జనస్వరం) :** మండలంలోని పూతిక పేట గ్రామంలో జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ లోకం మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం చేపట్టారు. పూతిక పేట గ్రామస్తులు మాధవిని జన నీరాజనాలతో స్వాగతించారు. మాధవి గడపగడపకు తిరుగుతూ గతంలో రెండు ప్రభుత్వాలకి మద్దతు తెలియజేసారని, ఇప్పటికీ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అని, ప్రజల బతుకుల్లో మార్పు రావాలంటే, పారిశ్రామికం గా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని తెలియజేసారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను లోకం మాధవికి వివరిస్తూ ఆ గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీల్లో ఎన్నో నెలల నుండి కాలువల్లో చెత్త పేరుకుని పోయిందని, అలాగే బోరింగ్ సమస్య, పారిశుద్యం మాధవి దృష్టి తీసుకువచ్చారు. మాధవి మాట్లాడుతూ ఆ సమస్యలను పరీక్షించి తాను అధికారంలో లేకపోయినా ఆ సమస్యను తీరుస్తానని మాధవి మాటిచ్చారు. అలాగే ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని వైసీపీకి అనుకూలంగా లేకపోతే వారి ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని, వాటిని తిప్పికొట్టేలా ప్రజలందరూ అంత సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండలం నాయకులు కురుమజ్జి గోవింద్, పతివాడ శ్రీనివాసరావు, పతివాడ సువర్ణ, శీల ప్రసాద్, యడ్ల పండు, శీర శ్రీనివాసరావు, యడ్ల వెంకటేష్, కొత్తూరు శ్రీనివాసరావు, జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మదరసాల విద్యా వాలంటరీకి జీతాలు, పిల్లలకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలి



**నెల్లూరు (జనస్వరం) :** ముస్లింల పవిత్ర విద్యా సంస్థలైన మదరసాల విద్యా వాలంటరీ కి జీతాలు మరియు పిల్లలకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయండి వాటి ఉనికి కాపాడండి.. అంటూ విద్యాసంస్థల నిర్వాహకులతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2019 నుంచి మదరసాలకు విద్యా వాలంటీర్లకు జీతాలు కానీ పిల్లలకు మిడ్ డే మీల్స్ కానీ ప్రొవైడ్ చేయడం లేదు. ఆయా సంస్థల మెయిం టైన్ చేస్తున్న నిర్వాహకులకు కష్టంగా మారింది, పలుమార్లు కలెక్టర్‌కి అర్జీ ఇచ్చినా దాని పరిష్కారం చూపులేక పోయారు. జనసేన తరఫున వారి సమస్య ను పరిష్కరించాలని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సెయి ంట్ పీటర్స్ విద్యా సంస్థలు, మదరసాలు, గురుకుల పాఠశాల విద్యాసంస్థలను కానీ నిర్లక్ష్యం చేస్తూ వాటిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ముస్లింలకు గత బడ్జెట్లో 16 కోట్ల 47 లక్షల కేటాయించుగా కోటి 20 లక్షల మాత్రమే ఖర్చు చేసి మిగిలినవి సంక్షేమ పథకాలకు మళ్ళించారు. అనాలోచితమైన నిర్ణయాలు వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పలమార్లు చెప్పినట్టు అన్ని కులాల వరకే అన్ని మతాల వారికి న్యాయం జరగాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిందే.. బాధితులకు న్యాయం జరగకుంటే జనసేన పార్టీ తరఫున నిరసన ఉధృతం చేసి వారి సమస్య పరిష్కరించేత ఎవరు కూడా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగులు కిషోర్‌తో పాటు జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మదరసాల నిర్వాహకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జనసేన జెండా దిమ్మెకు శంకుస్థాపన



**నకరికల్లు (జనస్వరం) :** ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామాల్లో జనసేన పార్టీ జండా దిమ్మె శంకుస్థాపనకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చి గ్రామ కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీని వాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయం ఇన్చార్జి సిరిగిరి మణికంఠ, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, గుండ్లపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉదారపు చినరాజు, గ్రామ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఏసుబాబు, గ్రామ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మన్యంపులి వీరాంజనేయులు, నకరి కల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ బత్తిని శీను, రాజుపాలెం మండల వైస్ ప్రెసిడె ంట్ అంచుల అనూష్, రాజుపాలెం మండల వైస్ ప్రెసిడెంట్, పసుపులేటి వెంకటస్వామి, రామాంజనేయులు, సుబ్బు, కేదరి రమేష్, సైదులు, శీను, ఆలీ, ఇనుముక్కల బాబు, జిల్లా, మండల, గ్రామ కమిటీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కి వినతిపత్రం



**పత్తికొండ (జనస్వరం) :** పట్టణంలో విద్యా, వైద్యం, అభివృద్ధికి, నోచుకోవడం నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ లేదన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ లేకపోవడంతో, జాయింట్ కలెక్టర్‌కి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పత్తికొండలో ప్రధానంగా విద్యలో భాగంగా ఆదర్శ పాఠశాలలో, గత సంవత్సరం నుంచి టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు జీవితాలు నాశనమవుతున్నాయి. ఇప్పుడు స్కూల్లో ఆరు మంది పైగా స్కూల్‌లో టీచర్స్ లేరు కంప్యూటర్ కోర్సుకు సంబంధించిన ఉపాధ్యాయులు లేరు. అందువలన ఈ స్కూల్లో చదువుతున్న 700 మంది విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మరి కొందరు విద్యార్థులు చదువుకోలేక మధ్యలోనే ఆపేస్తున్నారు. మోడల్ స్కూలుకు పిల్లలను పంపలేక టీషులు తీసుకొని వేరే ప్రైవేటు స్కూల్ నందు జాయినింగ్ చేస్తున్నారు, వెంటనే స్కూల్ నందు టీచర్స్ కొరత లేకుండా చూడాలని కోరారు. అలాగే వైద్యం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లేదు, ముఖ్యంగా పత్తికొండలో 30 పడకల ఆసుపత్రి కావడంతో, చుట్టుపక్కల గ్రామాల వారు పత్తికొండ ఆస్పత్రికి వివిధ రకాల వైద్యం కోసం వస్తున్నారు. రాత్రి సమయంలో వైద్యులు లేక రోగులు అత్యవసర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఏదైనా అత్యవసరం అయితే, ఆదోని, లేక కర్నూలుకు తరలిస్తున్నారు. ఇక్కడ వైద్యం అందక మార్గం మధ్యలో చాలామంది మరణిస్తున్నారు. అలాగే మరొక సమస్య, పత్తికొండ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని, తీసిన డ్రైనేజీ కాలువ ఇంతవరకు పూర్తి చేయకపోవడం ద్వారా, వివిధ షాపులు వారు, ఇంటి లోపలికి వెళ్లే కుటుంబ సభ్యులు, ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువగా వృద్దులు చిన్నపిల్లలు రాత్రి సమయంలో కాలవలో కింద పడి, ప్రమాదాలు గురవుతున్నారు, ప్రస్తుతం పనులు జరగకపోవడంతో తీసిన కాలువ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే రెండు వారాల క్రితం పత్తికొండ ఆర్డిఓకి కూడా సమస్యలు తెలియజేసాం కానీ ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని, జనసేన పార్టీ తరపున కోరారు. లేనియెడల జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయకాల బాబ్జి, రెడ్డి పోగు నాగరాజ్, వెంకటేష్, రాఘవేంద్ర, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి అండగా నిలిచిన జనసేన

**సూళ్లూరుపేట (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, ఆయన ముఖ్యమంత్రి కావాలని సంకల్పించి సూళ్లూరుపేట నియోజకవర్గంలో చేస్తున్న మన ఇల్లు "మన ఇల్లు – మన జనసేన" కార్యక్రమం చేపడుతున్నారు. అందులో భాగంగా తడ మండలం మాంబట్టు గ్రామంలో కొన్ని రోజుల క్రితం నిర్వహించినప్పుడు పెంచలదొర అనే దివ్యాంగుడిని గుర్తించి మిషన్ మారుతి సంస్థ సహకారంతో జనసేన తరఫున నియోజకవర్గ జనసేన పార్టీ యువనేత రోసనూరు సోమశేఖర్ నాయకత్వంలో ఎన్నారై బాల సుబ్రమణ్యం చేతుల మీదుగా ట్రై సైకిల్ అందించి కుటుంబానికి అండగా నిలిచారు. అలానే సహకరించిన మిషన్ మారుతి సంస్థ అధ్యక్షులు డాక్టర్ నవీన్ కుమార్ టీమ్‌కి సోమశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు. తడ మండల ప్రధాన కార్యదర్శి పులి దిలీప్ కుమార్, తడ మండల కార్యదర్శి పవన్ కాశి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జనసేవ కార్యక్రమంలో స్థానిక మాంబట్టు కట్టవ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



### మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో
## పవనన్న ప్రజాబాట విజయోత్సవ ర్యాలీ



**రాజంపేట (జనస్వరం) :** పట్టణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట విజయోత్సవ ర్యాలీ. మన్నూరు శివారు ఎల్లమ్మ గుడిలో పూజల అనంతరం పాదయాత్రగా వజ్రం కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ చేశారు. బైక్ ర్యాలీ నిర్వహించిన జనసేన యువత ఆరుమండలాల జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్‌ను సీఎం చేయడమే తమ లక్ష్యమని ఇంచార్జ్ మలిశెట్టి వెంకట రమణ వెల్లడించారు. రాజంపేట ప్రజల అభివృద్ధి సంక్షేమ లక్ష సాధన కోసం మీ ముందుకు వస్తున్నానని ఆదరించి ఆశీర్వదించాలని మలిశెట్టి వెల్లడించారు. ఇంకా నాయకులు చాలామంది ఉన్నారని, వారిని కొందరు లోకల్‌గా ఉన్న నాయకుల తొక్కేస్తున్నారని వారినందర్నీ గుర్తించి పవన్ కళ్యాణ్ జనసేన అని ఒక మంచి ప్లాట్ఫారంగా చేయాలని మలిశెట్టి వెంకటరమణ అన్నారు. జనసేన పార్టీ కోసం చాలామంది కృషి చేస్తున్నారని వారిని కచ్చితంగా గుర్తిస్తారని, పార్టీ కోసం ఎంతో కష్టపడుతున్నారని తప్పకుండా అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా అందరిని కూడా గుర్తించి జనసేన దీటుగా నిలబడి గెలుస్తుందని మలిశెట్టి వెంకటరమణ తెలిపారు.

### సత్యవేడు నియోజకవర్గ
## జనసైనికుల ఆత్మీయ సమావేశం




**సత్యవేడు (జనస్వరం) :** సత్యవేడు మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ ఆదేశాల మేరకు మండల కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ మాట్లాడుతూ మండలంలో గ్రామస్థాయిలో పార్టీని బలిపీఠం చేసే విధంగా ప్రతి ఒక్కరు అడుగులు ముందుకు వేయాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మేము ఉన్నాము అనే ధైర్యాన్ని కల్పించే విధంగా కార్యచరణ తీసుకోవాలని రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ సీఎం చేసే స్థాయిలో నిరంతరం కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఉపాధ్యక్షులు హేమంత్ మాట్లాడుతూ, అందరం ఐక్యమత్యంతో పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోవాలని, పవన్ కళ్యాణ్ గెలిస్తే రాష్ట్రం బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెంచయ్య, ప్రధాన కార్యదర్శి డి.వి.ఎస్.విజయ్ కుమార్, జ్యోతిశ్వర్, కార్యదర్శులు ప్రసన్న, సాయి లోకేష్, మునిశేఖర్, అనిల్ కుమార్, సురేష్, జనసైనికులు చంద్రశేఖర్, ప్రవీన్ కుమార్ పాల్గొన్నారు.

## గాయపడిన జనసైనికునికి చేయూత

**భీమిలి (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని ఆనందపురం మండలం దిబ్బడిపాలెంకు చెందిన జనసైనికుడు షినగం సురేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన్ని నియోజకవర్గం జనసేన ఇంచార్జి డా.సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసైనికుడికి రూ.20,000 ఆర్థిక సహాయంతో పాటు నిత్యా వసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో బి.వి కృష్ణయ్య, ఈ.ఎన్.ఎస్ చంద్రరావు, ఆనందపురం మండల పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# క్రైస్తవ స్మశాన వాటిక కోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలి

**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన. వెంకట మహేష్ 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి క్రైస్తవ స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ భవానీపురం క్రిస్టియన్ స్మశాన వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. భవానిపురం క్రైస్తవ స్మశాన వాటికలో శవపేటికను తీసుకొని వెళ్లి నలుగురు నడిచే దారి లేదని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్ధన చేసే పరిస్తితి లేదని, ఇక్కడ స్థలం సరిపోక క్రిస్టియన్ సోదరులు మరణించిన వారిని భూస్థాపనకి చాలా ఇబ్బందులు పడుతున్నారని, క్రైస్తవులు భూస్థాపన కార్యక్రమం గాల్లో చేసుకోవాలా? అని, కొన్ని సందర్భాల్లో పూడ్చిన దేహాలను కుక్కలు లాక్కెళ్ళిపోయే దుర్భర సంఘటనలు జరిగాయని, అని బ్రతికున్న వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని గద్దెనెక్కిన వైసీపీ నేడు మరణించిన క్రైస్తవులకు ఆరడుగుల స్థలం కేటాయించలేరా? అని ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు క్రిస్టియన్ సోదరులు ఎన్నిసార్లు అడిగినా, నాలుగు సంవత్సరాలు నుండి ప్రత్యామ్నాయ స్థలం చూపడం లేదని, పశ్చిమ వైసీపీ కార్యాలయానికి 2 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారు కానీ క్రైస్తవ స్మశాన వాటికకు 2 సెంట్లు. స్థలం కేటాయించలేరా? అని మీకు అక్రమ కట్టడాల మీద అక్రమ సంపాదన మీద దృష్టికి క్రైస్తవుల పైన లేదని, క్రైస్తవ స్మశాన వాటిక కు ప్రత్యామ్నాయ స్థలం చూపు లేకపోయారని, ఇక్కడ గంజాయి బ్యాచ్ గంజాయి తాగటం మందు కొట్టడం జరుగుతున్నాయని, పోలీస్ నిఘా కొరవడిందన్నారు. డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ మాట్లాడుతూ



క్రైస్తవ స్మశాన వాటికలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే స్థానిక నాయకులు పట్టిం చుకోవడం లేదని, వీరు అక్రమ నిర్మాణాల దగ్గర వసూళ్లపై పెట్టిన శ్రద్ధ స్థానిక సమస్యల మీద పెట్టడం లేదని, వీరు అధికారంలోకి వచ్చాక ఎంత దండుకున్నామా అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదని, క్రైస్తవ స్మశాన వాటిక వద్ద బ్యానర్ కట్టడా నికైతే ఇక్కడ స్థలం కావాలి కానీ లోపల ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసుకోవడానికి మీకు సమయం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏలూరి సాయి శరత్, ధారా రాము, ఏసుబాబు, పేల కోటేశ్వరరావు, సుధాకర్, ప్రసాద్, తమ్మిన లీలా కరుణాకర్, హనుమాన్, కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, కమల సోమనాదం, వెన్న శివశంకర్, కార్తీక్, చనమల్ చనమల శెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ వ్యవస్థలో ప్రక్షాళన జరగాలి : మైలేరీ మల్లయ్య

**ఆళ్ళగడ్డ (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏలూరు సభలో వాలంటరీలు వ్యవస్థ వలన సేకరించినటువంటి ప్రజల వివరాలు బ్యాంక్ డీటెయిల్స్, ఆధార్, మొబైల్ నెంబర్స్ వైసీపీ ప్రభుత్వం ఎంత వరకు భద్రతను తప్పుబడుతూ కొంతమంది వాలంటరీల వలన మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆళ్ళగడ్డ వైసీపీ ఎమ్మెల్యే, నాయకులు బలవంతంగా కొద్దిమంది వాలంటీర్ల చేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను కాల్చడాన్ని ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ వాలంటరీలకు వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నటువంటి 5000 వేలకు మరో రూ. 5000 అదనంగా ఇవ్వాలని కోరుకునే వ్యక్తి తప్ప వాలంటరీల పొట్ట కొట్టడానికి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయలేదని తెలియజేశారు. డిగ్రీలు చేసిన యువతుతో 5000 జీతం ఇస్తూ బంగారు భవిష్యత్తు ఉన్నటువంటి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి సంవత్సరానికి 2,30,000 మందికి ఉద్యోగాలు ఇస్తామని, అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్న ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. జనసేన అధికారంలోకి వస్తే ఒక్కో నియోజకవర్గంలో 500 మంది యువతకు ఒక్కొక్కరికి చిన్నపాటి పరిశ్రమలు ఏర్పాటుకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించి తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశం కల్పించే విధంగా యువతకు పవన్ కళ్యాణ్ మేనిఫెస్టోలో చేర్చారని తెలియజేశారు. జనసేన కార్యకర్తలు పాలసీ విధానాల మీద వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి ప్రజల తరపున మాట్లాడుతుంటే వైయస్సార్సీపి సోషల్ మీడియా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం పెళ్లిల గురించి పోస్టులు చేస్తున్నారు. జనసేన కార్యకర్తలు ఎప్పుడు కూడా జగన్ రెడ్డి వ్యక్తిగత జీవితం గురించి వారి కుటుంబంలోని ఆడవాళ్ళ వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడు పోస్టు చేయలేదు. ఎందుకంటే మా నాయకుడు పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన సంస్కారం నేర్పారు కనుక రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నాయకులను ఓడించే బాధ్యత ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసైనికులు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్, వేముల కోటి, ఆంజనేయులు, రమణాచారి, సజ్జల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు వేయాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర



**విశాఖపట్నం (జనస్వరం) :** సబ్బవరం మండలం దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి వెద్దుల నరవ, ఈ గంగవరం, అజనగిరి గ్రామాలకు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని అజనగిరి నుండి కొత్తూరు వేద్దుల నరవ వరకు పాదయాత్ర చేసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు వచ్చిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజు సోషల్ మీడియా లో మాట్లాడుతూ 7 రోజుల్లో శంకుస్థాపన చేస్తాను అని చెప్పి 3 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభించలేదని, చాలా దురదృష్టకరం దినంగా భావించవచ్చని, ఈ వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో రోడ్లు లేకపోవడం వల్ల ఈ రహదారిలో సుమారు ప్రతి రోజు ఏదో ఒక యాక్సిడెంట్ జరిగి వాహనదారులుకు దెబ్బలు తగులుతున్నాయన్నారు. ఈ రోడ్డు సుమారు చోడవరం, సబ్బవరం మండలం ప్రజలకు రైల్వే స్టేషన్‌కు గాజువాక వెళ్లడానికి ప్రధానమైన రహదారని ఇటువంటి రోడ్డును చిన్నచూపు చూడడం మీ పరిపాలన దక్షతకు నిదర్శనం అని, ఒక నెల రోజులో రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేసి ప్రజలకి రోడ్లు అందుబాటులో తీసుకుని వచ్చిన తర్వాత జనసేన పార్టీ ప్రభుత్వం రాగానే ప్రభుత్వ నిధులతో ఈ రోడ్డును మరింత బాగు చేస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ మల్లు ముత్యాల నాయుడు బాధ్యత తీసుకొని మీ సొంత గ్రామం అయిన వేద్దుల నరవ ప్రజలకు, మీ పరిసర గ్రామ ప్రజలకు సురక్షితమైన రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని, మీ ఇంటి ముందే చాలా పెద్ద గొయ్యి ఉన్న ఇప్పటివరకు ఎటువంటి మరమత్తు పనులు చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మీరు సామాన్యుడిలాగా పేపర్లు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారని మీ బాధ్యతను మర్చిపోవడాన్ని ప్రజలు తప్పకుండా మిమ్మల్ని గమనిస్తున్నారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జనసైనికుడికి నాయకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ రాజ్, గంగవరం రాజు, గోపి, ప్రసాద్, అప్పారావు, రమణ, వరహాలు, కృష్ణ, నాగరాజు, బొడ్డు నాయుడు, గవర శ్రీను పాల్గొన్నారు.

## పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

**విశాఖపట్నం (జనస్వరం) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ పాఠశాలలో వంట సామాగ్రిని అందజేశారు. దక్షిణ నియోజకవర్గం నాయకులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 201ఏ గవర్నర్ డాక్టర్ కందుల నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఈ వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 201ఏ అఫీషియల్ విజిట్లో భాగంగా క్లబ్బులు అన్నిటికీ పర్యటిస్తారని, అందులో భాగంగా వాసవి క్లబ్ వారు చేసే సేవలను పరిశీలించినట్లు తెలిపారు. సామాజిక బాధ్యతగా వాసవి క్లబ్ నిర్విరామంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎంతోమందికి చేయూత అందిస్తుందని చెప్పారు. ఎన్నో పేద కుటుంబాలలో వెలుగును నింపిందన్నారు. వాసవి క్లబ్, జనసేన పార్టీ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఎటువంటి ప్రతిఫలేక్ష లేకుండా నిస్వార్థంతో వాసవి క్లబ్, జనసేన పార్టీ పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే పాఠశాలకు వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్ పర్సన్ చెక్క బంగారాజు, రీజినల్ సెక్రటరీ కేసారపు నాగేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ సిల్వర్ స్టార్ వరధాకృష్ణ, కొలుకూరి రామకృష్ణ, గుర్రాల శ్రీను, భాచ్చు అప్పలరాజు, ఎస్ సతీష్ కుమార్, కేసారపు సుబ్బారావు, ఉడా రాజు, కోట్ల రాధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# గాడిద మెడలో "సిబిఐ దత్తపుత్రుడు తుగ్లక్" పోస్టర్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన జిల్లా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంత చెప్పినా దీనికి అర్థం కాదని గాడిదని చూపిస్తూ ఒకే తరహాలో ఓండ్ర పెట్టడం తప్ప ఆలోచన చేసే ధోరణి లేదా అని ప్రెస్ మీట్ లో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యవస్థలో లోపాలు ఉన్నాయి వాలంటరీ వ్యవస్థకు వ్యక్తిగత సమాచారం ఎందుకు ఇవ్వాలి, అది దుర్వినియోగం అవుతుందని పవన్ కళ్యాణ్ అడిగితే సంస్కారం లేని మాటలు మాట్లాడతావు అది నోరా కుప్పతొట్టా జగన్.. ఐడి కార్డు లేకుండా వాలంటీర్లు సమాచారాలు సేకరిస్తున్నది వాస్తవం మాన్యువల్ గా, ట్యాబ్ లో తీసుకున్న ఐపాక్‌లో నమోదు చేస్తున్నారు. ఈ వ్యక్తిగత సమాచారం అంతా కూడా ప్రైవేట్ వ్యక్తుల ఎఫ్ఓఎ ఆధ్వర్యంలో ఉండటం అనేది ఎంత నిజమో తెలుసు. నిన్నటికి నిన్న ఎస్పీ మీటింగ్ పెట్టి కేవైసీ వ్యక్తిగత ఆధారాలు కారణంగా లక్షలు డబ్బులతో దోపిడీ గురించి ప్రస్తావించిన మాట మీకు బోధపడినట్లు లేదు. నిన్న బ్రాహ్మణ కాకలో రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వాలంటీర్లు వ్యక్తిగత సమాచారం ఆధారంగా 80 లక్షలు దుర్వినియోగం చేస్తూ వేరే వారి ఖాతాలకు మళ్లింపు చూడలేదా..? నీ స్క్రిప్ట్ రాసే వాడికి జీతాలు ఇవ్వడం లేదేమో ఒకే స్క్రిప్ట్ రాసి మాకు బోర్ కూడా బోర్ కొడుతుంది. ఈ రోజున బహిరంగ సభలో పనికిమాలిన మాటలు మాట్లాడే మీరు మీ పిల్లలు వాళ్ళ వాలంటీర్లు అన్నావు. మీ పిల్లలకి ఇచ్చే జీతాలు ప్రభుత్వం ఎందుకు కట్టాలి జగన్. వ్యక్తిగత సమాచారం అంతా తీసుకొని ఏ ఇంట్లో ఎంత మంది మహిళలు ఎంతమంది ఉద్యోగస్తున్నారు ఎంతమంది ఆస్తిపాస్తులు ఉన్నాయి ఎంతమందికి ఏ పథకాలు వస్తున్నాయి తెలుసుకొని ఒక బటన్‌తో వాళ్ళ రాతను తలకిందులు చేసేటట్లు ఒక వ్యవస్థను మాఫియాని రన్ చేస్తున్నావన్నది నిజం. కార్యకర్తలుగా పని చేయించుకుంటున్న వాలంటీర్లకు ప్రభుత్వం ఎందుకు జీతాలు ఇవ్వాలి. కొంతమంది వాలంటీర్లు చేస్తున్న తప్పుడు పనుల వల్ల మిగిలిన అమాయక యువత ఎందుకు బలి కావాలి.. బ్రాహ్మణ కాక లో జరిగిన లాంటి అవినీతి బాధ్యులు ఎవరు..? లాగిన్ ఐడి అంతా వాళ్లక్కి ఇచ్చి జరిగిన అవినీతి కి ఐదువేల జీతం తీసుకునే వాలంటీర్ ఏ విధంగా బాధ్యులు అవుతారు. వీటికి జవాబుదారు ఎవరు వాలంటీర్లకు బాస్ ఎవరో తమరు తెలపాలి. రాష్ట్రంలో అక్కడక్కడ వాలంటీర్లు మహిళలను వేధించడం నీ కళ్ళకు కనిపించలేదా. బెంగళూరు ప్యాలెస్ లో చేసిన అరాచకాల చట్ట అందరికి తెలుసు అక్కడ రాసలీలలు గురించి వైసిపి మంత్రుల గంట వ్యవహారాలను అందరికీ తెలిసినవే.. మిమ్మల్ని పాపం పసివాడు అనుకునే పరిస్థితి లేదు. జగన్‌కి కళ్ళముందు ఓటమి కనిపిస్తుంది అందుకే ఏం మాట్లాడాలో తెలియక పిచ్చిపిచ్చిగా వెర్రి కేకలేస్తున్నాడు. ఒక వ్యక్తిపై కోర్టులో విచారణ జరిపించాల్సిందిగా జీవో జారీ చేసిన మొట్టమొదటి పిచ్చి సీఎంగా జగన్ నిలిచిపోతారని తెలిపారు. నాలుగు సంవత్సరాల వైఫల్య పాలన ప్రజలు గమనిస్తూనే ఉన్నారు తగిన గుణపాఠం చెప్పి మమ్మల్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నిర్మల, సురేష్, చిన్నరాజా, షాజహాన్, ఖలీల్, హేమచంద్ర యాదవ్, వర, మౌనిష్, హరి, శీను తదితరులు పాల్గొన్నారు.

## పాతకోట, రేగం రహదారులను త్వరగా నిర్మించాలి



**అనంతగిరి (జనస్వరం) :** పాతకోట, రేగం రహదారులను త్వరగా నిర్మించాలని జనసేన పార్టీ మురళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లా డుతూ అనంతగిరి మండల కేంద్రము నుండి మాలింగ వలస, పాతకోట, రేగం, నందిగుమ్మి, మద్ది గరువు, వయా పెదబయలు గ్రామాలను అనుకొని నిర్మిస్తున్న రోడ్డును త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో రోడ్డు నిర్మించాలని అనంతగిరి జనసేన పార్టీ నాయకులు, మురళి, నవీన్, ప్రవీణ్. రామారావు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ఈ రింగ్ రోడ్డు కొరకు నాలుగు కోట్ల ఎనభై ఆరు లక్షల రూపాయలు మంజూరయ్యాయని అప్పటి అధికారులు కాంట్రాక్టర్లు కలిసి రోడ్డు మధ్యలో వదిలేసి నిధులన్నీ కాజే శారన్నారు. అలాగే మధ్యలో కల్వర్టు కూడా నిర్మించకుండా వదిలేయడంతో ఆయా గ్రామాల గిరిజనులు నిత్యావసర సరుకుల కోసం మండల కేంద్రానికి రావటానికి నానా అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర వైద్య సేవలు నిమి త్తం ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయత్నిస్తున్నారని నాయకులు విమర్శిం చారు. ఇప్పటికైనా ఈ రింగ్ రోడ్డు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే మం డల కేంద్రానికి రావటానికి సుమారుగా ఒక వంద గ్రామాల గిరిజనులకు సమ యం ఆదా అవుతుందన్నారు. సుమారుగా ఒక 30 కిలోమీటర్లు మండల కేం ద్రానికి రావటానికి దగ్గరవుతుందని నాయకులు తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ రోడ్డు పనులు జరగకపోవడంతో గిరిజనులపై సవతి ప్రేమ చూపిస్తున్నారని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు అధికంగా పాల్గొన్నారు.

## జనసేన ఐ.టి చైర్మెన్ మిరియాల శ్రీనివాస్‌ను కలిసిన అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం

**బెంగళూరు (జనస్వరం) :** జనసేన పార్టీ ఐటి విభాగం చైర్మన్ మిరియాల శ్రీనివాస్‌ని అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం అధ్యక్షులు మురళి గౌడ, కమిటీ సభ్యులు అనిల్ బెంగళూరులో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటి టీం అందిస్తున్న సేవలకు విలువ కట్టలేమని అన్నారు. జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటి టీం సభ్యులు, అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఆత్మకూరు (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గం అనంత సాగరం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థను మొత్తాన్ని తప్పు పట్టలేదని, వ్యవస్థలో కొంత మంది చేసే పనులను మాత్రమే చెప్పారన్నారు. అలాగే వాలంటీర్లుగా డిగ్రీలు పీజీలు చేసిన వాళ్ల సైతం అయిదు వేల రూపాయల కోసం వాలంటీర్ జాబ్ చేస్తున్నారన్నారు. అంటే రోజు కు 166 రూపాయలతో 10 గంటలు చాకిరీ పని చేయడం దారుణమని, వారికి తక్షణ మే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి మంచి ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. తప్ప కొంతమంది వైసీపీ నాయకులు కావాలని వాలం టీర్లను కించపరచారని దుమారం రేపడం సరికాదన్నారు. వారాహి యాత్ర విజయవంతంగా సాగుతున్న సందర్భంగా వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ మీద కుట్ర పన్నినట్టు తెలుస్తుందన్నారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు జన సేన పార్టీ అధ్యక్షులుశ్రీ పవన్ కళ్యాణ్ జోలికొస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు షేక్ కరిముల, మంగు దొడ్డి హరి కృష్ణ నాగభూషణం, వెంకట్ రమణ, పెనగలురు చిన్నయ్య, గల్ల నాగ రాజు, అజయ్ పాల్గొన్నారు.

## పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

### అన్న చందంగా జగనన్న ఇల్లులు



**విజయనగరం (జనస్వరం) :** రాష్ట్రంలోని అతి పెద్ద లేఔట్ అని ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే గుంకలం లేఔట్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైందని ఆరోపించారు. గుంకలం లే అవుట్ లో పేదలు ఇల్లు నిర్మించుకు నేందుకు కనీస సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారని, ముఖ్యంగా ఇల్లు నిర్మించుకునేందుకు నీటి సదుపాయం లేక బ్లాక్‌లో 600 చొప్పున వాటర్ ట్యాంకులు కొనుక్కొని పనులు చేసుకుంటున్నారని వెంటనే ఈ దోపిడీని ఆపి బోర్లు మోటర్లు హ్యాండ్ పంపులు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ యువ నాయకులు హుస్సేన్ ఖాన్, నాయకులు యర్నాగుల చక్రవర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. అధికారులు సానుకూలంగా స్పందించారని, లేదంటే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజా సంఘాలతో ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసైనికులు భవాని, రమణ, పండు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతకు వినతిపత్రం అందజేత



**కూకట్‌పల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర, కూకట్‌పల్లి ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సూచనల మేరకు కూకట్పల్లి జోనల్ కమిషనర్ మమతకి వినతి పత్రం అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల దాడిలు అధికమైనాయన్నారు. రెండు రోజుల క్రితం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న దయ్యార్ గూడా రూప సెంటర్లో మయాంక్ (9) బాలుడు ఆడుకున్న సమయంలో కుక్కలు దాడి చేశాయన్నారు. బాలుడి ఎడమచంప, దవడ, చెవి భాగాలను తీవ్రంగా గాయపరిచాయి. గతంలో కూడా కూకట్‌పల్లి నియోజకవర్గంలో మూసాపేట్ డివిజన్లో-117 ఉన్న యాదవ బస్తీ, కబీర్ నగర్, ఫతేనగర్ డివిజన్లో-118 ఉన్న భవాని నగర్ ఈ కుక్కల దాడుల వల్ల ప్రజలు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు గాయపడ్డారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్లో వీధి కుక్కలు అధిక సంఖ్యల ఉండటం వల్ల అవి మనుషుల మీద పడి దాడి చేస్తున్నాయన్నారు. వీటి పైన చర్యలు తీసుకొని నియోజకవర్గంలో వీధి కుక్కల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, నాగేంద్ర, వెంకటేశ్వరరావు, కిషోర్ నాగరాజు, కలిగినీడి ప్రసాద్, రాము, పండు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



**ధర్మవరం (జనస్వరం) :** పట్టణానికి సంబంధించి బూత్ కమిటీలపై జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూదన రెడ్డి పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రతి వార్డ్ లోను ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను, డబుల్ ఓట్లను గుర్తించి వాటిని తొలగించే దిశగా సంబంధిత అధికారులు సూచించాలని తెలిపారు. అలాగే బాధ్యతగా అర్హులైన వారిని ఓటర్ జాబితాలోకి చేర్పించి, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కోవడానికి మనమంతా సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని 104 బూతులకి ఓటర్ పరిశీల సభ్యులుగా పార్టీ నాయకులను ఏర్పాటు చేశారు.

## జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శ

**ఆముదాలవలస (జనస్వరం) :** ఆమదాలవలస మున్సిపాలిటీ వెంగలరావు కాలనీకి చెందినటువంటి రాంసాయి అని యువకుడు అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ చనిపోయినటువంటి రాంసాయి ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. తమ కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కశిం వలస గ్రామంలో అనారోగ్యంతో చనిపోయినటువంటి వాకాడ సింకయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్, టౌన్ జనసైనికులు, బగాది ఫణికుమార్, గంగు కోటేష్, సాగర్, తవిటి నాయుడు, పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచి వేయాలని చూస్తోంది

ఏలూరు (జనస్వరం) : రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తు ఉంది. పవన్ కళ్యాణ్‌ని అరెస్టు చేయాలని జీవో నెంబర్ 16ని వినియోగిస్తుంది. అంటే ప్రజాస్వామ్యంలో ఎవరూ కూడా ప్రశ్నించకూడదు. ఏ అరాచకం చేసిన కూడా సైలెంట్ గా ఉండటమే. పవన్ కళ్యాణ్‌కి వస్తున్నటువంటి ప్రజాదరణ చూసి వారిని భయపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్ డైరెక్షన్‌తో ఈ ఘోరమైనటువంటి జీవోని తీసుకొచ్చారు. ఆయన అరెస్టు చేయాలి. ఆయన మీద కేసులు పెట్టాలి. అన్నటువంటి ఆలోచనతో తద్వారా ఆయన బెదిరించాలని ఎవరూ కూడా ప్రశ్నించకూడదని జీవో నెంబర్ 16 ను తీసుకురావడం ఈ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. దాని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఏదైతే వాలంటరీ వ్యవస్థ అయితే ఉందో ఈ వ్యవస్థని వారి జేబులో పెట్టుకొని వారి ద్వారా ఈ సమాచారం గోప్యంగా తీసుకొచ్చి అది ఎక్కడ పెడుతున్నారని ప్రశ్నించినందుకు, ఈ జీవో నెంబర్ 16, ఈ రకంగా చూస్తే మన ఏలూరు శనివారపుపేట నుండి ఒకరు లెటర్ పంపించారు. వాలంటీర్లు ఏ విధంగా ట్రాప్ చేస్తున్నారనేది ఒక లెటర్ పంపించింది ఒక మహిళ. దీన్ని బట్టి ఎక్కడికి పోతుంది ఈ సమాజం అంటే ప్రశ్నించిన వాళ్ళ మీద కేసులు పెట్టి బెదిరించి వారికి ఎక్కడ కూడా స్వేచ్ఛ లేకుండా భంగం కలిగించినటువంటి ఈ ప్రభుత్వం. ఇప్పటి వరకు గడిచిన నాలుగు సంవత్సరాలలో విధ్వంసాలు తప్పించి ఎక్కడా కొట్టుకోవడం చంపకపోవడం కేసులు పెట్టడం ఏదైనా ప్రక్రియ మీద విధ్వంసం చేసి కేసులు పెట్టడం ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. 9వ తారీఖున ఏలూరు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ చాలా సమస్యల లేవనెత్తారు



కాదు నివేది గురించి మాట్లాడారు. వాలంటరీ వ్యవస్థ నీ తప్పుదారి పట్టించి ప్రజల డేటా గోప్యతను మీరు వైసీపీ నాయకులకి ఇస్తున్నారని దానిమీద మాట్లాడారు.. అనేక సమస్యల మీద మాట్లాడారు. ఏ ఎమ్మెల్యే గాని ఏ నాయకుల్ని గాని పేరు పెట్టి వ్యక్తిగతంగా ఎవరిని దూషించలేదు కానీ ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ప్రెస్ మీట్ పెట్టి ఆయన అడిగిందేంటి ?? ఇన్ని సంవత్సరాలైనా ఏలూరు గవర్నమెంట్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ నిర్మాణం చేయలేకపోయినటువంటి అసమర్థులు మీరు. ఈ సమస్యలన్నింటి మీద మాట్లాడకుండా ఉండేందుకు జీవో నెంబర్ వన్ తీసుకొచ్చి పబ్లిక్ మీటింగ్లు పెట్టకూడదు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడం కోసం ప్రజల గొంతుని ప్రతి పక్ష పార్టీలు గొంతుని నొక్కాలి. అటువంటి ఆలోచనతో జీవో నెంబర్ వన్ తీసుకొచ్చారు. దానిని తీవ్రంగా హైకోర్టు ఖండించి కొట్టివేసింది. ఈరోజు ఏమో జీవో నెంబర్ 16 తీసుకువచ్చి పవన్ కళ్యాణ్‌ని కట్టడి చేయాలని పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి వస్తే మన ఉనికిని కోల్పోతాం మన పదవులు కోల్పోతామని, మన మనం చేసేటువంటి దోపిడీకి ఈ పవన్ కళ్యాణ్ అడ్డు వస్తున్నాడు అని, అందుకనే పవన్ కళ్యాణ్‌ని ఎలాగోలాగ బెదిరించాలి అరెస్టు చేయాలనే ఆలోచన ఏదైతే ఉందో దానిని నిర్వీర్యం చేయాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, సీనియర్ నాయకులు రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి ప్రసాద్, టౌన్ సెక్రటరీ సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిత్తిరి శివ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోస పర్తి రాజు, పైడి లక్ష్మణరావు, బోండా రాము నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి అండగా జనసేన పార్టీ నాయకులు



ఎమ్మిగనూరు (జనస్వరం) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సిల్వరి వెంకటేష్, భార్య సౌజన్య, ఇటీవలే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆమెకు జనసేన పార్టీ నాయకులు రాహుల్ సాగర్, కాసా రవి ప్రకాష్, కర్ణం రవిలు కలసి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం కృషి చేస్తున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు తమ కుటుంబ మనిషిగా భావిస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఇంత పెద్ద కుటుంబంలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తమకు తోచిన విధంగా సహాయం చేయడంలో ముందుంటామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పార్టీ క్రియాశీలక సభ్యులు ఎటువంటి ఇబ్బందులకు గురైనా తమకు తోచిన విధంగా సహాయం చేస్తామని తెలిపారు.

## ఒక మార్పు కోసం జనసేనకు ఓటు వేయండి

### లోకం మాధవి పిలుపు

నెల్లిమర్ల (జనస్వరం) : నెల్లిమర్ల నియోజకవర్గం నెల్లిమర్ల మండలం, వల్లూరు గ్రామంలో కడప గడపకు జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు లోకం మాధవి గడపగడపకు పర్యటించి ఒక మార్పు కోసం మంచి అభివృద్ధి కోసం జనసేనకు ఓటు వేయాలని స్థానికులు అభ్యర్థించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని, తమ బిడ్డల భవిష్యత్తు కోసం వారి భావితరాల కోసం ఈసారి ఆలోచించి మంచి వ్యక్తి అయిన పవన్ కళ్యాణ్‌కి వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లూరు నాయకులు టింగు రంగ, చైతన్య, జయరాజ్, ఈశ్వర్ రావు, అలాగే నెల్లిమర్ల నాయకులు కురుమజ్జి, గోవింద్, ఆల్తి రామచంద్ర, తదితర జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.



## డ్రైనేజీ వ్యవస్థను రిపేర్ చేయించే విషయంలో ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలి

శేరిలింగంపల్లి (జనస్వరం) : నియోజవర్గ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్యర్యంలో లింగంపల్లి అండర్ పాస్, చందానగర్ అండర్ పాస్ బ్రిడ్జీలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకుంట్ల తారకరామా రావు ప్రొద్దున లేస్తే హైదరాబాద్ను విశ్వ నగరంగా తీర్చిదిద్దామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వ పెద్దలు వాస్తవానికి సామాన్యులు, బీద, బడుగు బలహీన వర్గాల జీవన విధానాల్లో మెరుగు పడటం కోసం అయితే ఎటువంటి కృషి చేయడం లేదు. మన శేరిలింగం పల్లి నియోజకవర్గం నుండి అయితే పన్నుల రూపంలో రాష్ట్రంలో అధిక ఆదాయం మన నియోజకవర్గం నుండి చెల్లిస్తున్నాం, కాని శేరిలింగం పల్లి అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులు అయితే కేటాయించటం లేదు. మధ్యతరగతి ప్రజలకు కనీస అవసరాలను తీర్చటంలో కూడా ప్రభుత్వం విఫలమౌతున్నది. లింగంపల్లి, చందానగర్ అండర్ పాస్‌ల ద్వారా రోజుకు వేలాది మంది ప్రయాణిస్తున్నారు. అయితే వర్షాలు వచ్చినప్పుడల్లా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఇదే విషయాన్ని వినతి పత్రాల ద్వారా ఇప్పటికే 4, 5 సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయినప్పటికీ, అధికార యంత్రాంగం మొద్దు నిద్ర



వీడటం లేదు, వేసవి కాలం లో సైతం ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం చూస్తే ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ ఎంటో తేటతెల్లం అవుతుందన్నారు. ఎన్నికల సమయాల్లో కాకుండా ఇటువంటి సమయాల్లో శేరిలింగం పల్లి ఎమ్మెల్యే నియోజకవర్గం అంతా తిరిగితే ప్రజలు సమస్యలు తెలుస్తాయని హితవు పలికారు. వెంటనే లింగంపల్లి, చందానగర్ అండర్ పాస్‌ల డ్రైనేజ్ వ్యవస్థను రిపేర్ చేయించి, శాశ్వత పరిష్కారం కొరకు ఆలోచనలు చేయాలని, ఈ సమస్యకు పరిష్కారాలను చూపాలని డిమాండ్ చేసారు. లేని యెడల రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నాయకులు బి.అరుణ్ కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, హనుమంతు నాయక్, పుష్ప, స్వామి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ నీతి మాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

గూడూరు (జనస్వరం) : స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక జగన్ మోహన్ రెడ్డి చెత్త వాగుడు వాగుతున్నారన్నారు. వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం హైదరాబాద్ లోని ఎఫ్ఓఏ కంపెనీలో ఎందుకు ఉంది ఆ కంపెనీ ఎవరిదో చెప్పాలన్నారు. ఏ ఒక్క వాలంటీర్‌కి ఐడీ కార్డు లేదని, కొంతమంది వాలంటీర్లు మహిళలు మైనర్ బాలికల పై అత్యాచారాలు, వేధింపులకు పాల్పడ్డారని ఆ సంఘటనలకు బాధ్యులు ఎవరని, వాలంటీర్లు సేకరిస్తున్న డేటా దుర్వినియోగం అవుతుంటే ఏ అధికారి, ఏ మంత్రి బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. ఆధార్ బ్యాంకు డీటెయిల్స్, యువతులు అలాగే అవివాహితుల వివరాలను, ఫోన్ నెంబర్లను ఏ కారణంతో తీసుకుంటున్నారో చెప్పాలన్నారు. అలాగే ఏ ఒక్క వాలంటరీకి ఐడి కార్డు కూడా లేని విషయం తెలిసిందేనని వీరు సేకరిస్తున్న విషయాలు ఎక్కడికి వెళున్నాయో చెప్పాల్సిన అవసరం ప్రభుత్వంకు ఉందన్నారు. వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడే జగన్మోహన్ రెడ్డి కుటుంబ చరిత్ర గురించి కూడా మేము కూడా మాట్లాడగలమని వైఎస్సార్ చనిపోయినప్పుడు జగన్ కలకత్తాలో ఉన్న మాట వాస్తవం కాదా అని, ఆ సమయంలో హోటల్‌లో ఏ మీటింగ్‌లో ఉన్నారో చెప్పలన్నారు. బెంగళూరు ప్యాలెస్ లో చేసిన అరాచకాల చిట్ట



అందరికి తెలుసని అలాగే అక్కడ జరిగిన రాష్ట్రాలలో గంట అరగంట కార్యక్రమాల వివరాలు బయటకు వస్తాయని ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వందల కోట్లు నిధులు పేరిట అధికారులతో పంపించారని, ఈ విషయాన్ని కూడా త్వరలోనే బయటపెడతామన్నారు. మీ కుటుంబంలో ఉన్న అక్రమ సంబంధాల గురించి వాటి వల్ల జరిగిన అరాచకాల గురించి కడప జిల్లాలో ఎవరిని అడిగినా చెప్తారని మరోసారి చెత్తవాగుడు ఆగితే మూల్యం చెల్లించుకోవడం తప్పదన్నారు. నువ్వు మాట్లాడే ప్రతీ మాటలోనూ, మాటల్లోనూ నీ ఓటమి కనిపిస్తుందని రాబోయే రోజుల్లో ప్రజల తగిన బుద్ధి చెప్తారన్నారు. అనంతరం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఇంద్రవర్ధన్, విష్ణు, శివలు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువశక్తిని నిర్వీర్యం చేస్తూ శ్రమ దోపిడీ చేస్తున్న జగన్ సీఎంగా అనర్హుడన్నారు. మాకు సంస్కారం వుంది కాబట్టే ఇప్పటివరకు నీ వ్యక్తిగత విషయాలు మాట్లాడలేదని,, ఇకపై నువ్వు పవన్ వ్యక్తిగత విషయాల జోలికి వస్తే జన సైనికులు నీ వంశ నీచ చరిత్ర బయట పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అవినాష్, సనత్, సాయి, శ్రీనాథ్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబుకి ఘన స్వాగతం పలికిన జనసైనికులు



పెందుర్తి (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీలో జాయిన్ అయినా విశాఖ పట్నం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి 88 వార్డ్ జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుభాభినందనలు తెలిపారు. వారి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జనసేన పార్టీ మరింత అభివృద్ధి చెందాలని విజయవాడ అమ్మవారి కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా మీకు ఉండాలని అమ్మవారి సాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. వార్డు నాయకులు గోపి, ప్రసాద్, గంగవరం రాజు, శ్రీను, నరేష్, దుబాయ్ రాజు, కార్తిక్, సూర్య, గావర శ్రీను, సిద్దు, నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

విశాఖపట్నం (జనస్వరం) : పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పర్యటించారు. ఆయన ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో 78 రోజులపాటు నిర్విరామంగా పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నేరుగా వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచి పనులను అందరికీ వివరించారు. రాష్ట్ర రాజకీయాలలో జనసేన కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు అంతా కలిసి సమన్వయంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖలో కూడా జనసేన పార్టీ జండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండన

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ వెంకటగిరి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడాన్ని ఖండిస్తూ శనివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నందు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా, నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఈ వైసీపీ సేకరిస్తున్న సమాచారం ఎక్కడికి వెళుతుంది? డేటా ఎక్కడ స్టోర్ చేస్తున్నారు? ఈ వ్యవస్థకి అధిపతి ఎవరు? వారు తప్పు చేస్తే బాధ్యత ఎవరు వహిస్తారు? వారి ద్వారా ప్రజలకి సంబంధించిన సెన్సిటివ్ డేటా కొంత మంది నేరగాళ్లకు వెళుతుంది రాష్ట్రంలో మహిళలకి ఇబ్బంది కలుగుతుంది అని మాట్లాడితే?? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేకనో ! సమాధానం లేకనో పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి నిసిగ్గుగా మాట్లాడారని తెలిపారు. నువ్వు అంతా పారదర్శకంగా వాలంటీర్ వ్యవస్థను నడుపుతుంటే అడిగిన



ప్రశ్నలకి సమాధానం చెప్పు, అంతే కానీ ఇలాంటి చిల్లర మాటలు ముఖ్యమంత్రి స్థాయిని దిగజారుస్తుందని తెలిపారు. మీ తండ్రి చనిపోయిన రోజు కలకత్తా లో ఏ పరిస్థితిలో ఏ మీటింగులో ఉన్నారో మాకు తెలుసని? మీ బెంగళూర్ పాలస్ లో జరిగే రాసలీలలు గురించి కూడా మాకు తెలుసని? మీ కుటుంబంలో ఉన్న అక్రమ సంభంధాలు గురించి కూడా తెలుసని? మీ తాతల కాలంలో మీరు ఎన్నో భార్యకి సంతనమో కూడా మీ పులివెందుల ప్రజలకి, రాష్ట్ర ప్రజలకి తెలుసు అని మండి పడ్డారు. విధానాల పరంగా మాట్లాడకుండా, ఓటమి భయంతో చిల్లర మాటలు మాట్లాడడం తగదని ముఖ్యమంత్రి అంటే అందరికీ ఆదర్శంగా ఉండాలి కానీ ఇంత నీచానికి దిగజార కూడదని ఎద్దేవా చేశారు. మీ వ్యక్తిగత జీవితం గురించి కూడా జనసేన పార్టీ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని, మా సంస్కారం వాటిని బయట పెట్టకుండా అడ్డుపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి బెంగళూరు పాలస్ లో చేసిన చీకటి పనులు ఎక్కడ బయటకి వస్తుందని కర్ణాటక ఎన్నికల్లో ఒక కాంగ్రెస్ నాయకుడికి వందల కోట్లు ఇవ్వడం నిజము కాదా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లు ద్వారా ప్రజలకి ఎంత నష్టం జరుగుతుందో తెలపడంతో వీళ్ళ గుట్టు రట్టయింది జీర్ణించలేక ఇలాంటి వ్యాఖ్యలు చేశారని తెలిపారు. మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగిస్తే ధీటుగా మీ చీకటి పనులు బయట పెడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పుల గోపి, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివ కుమార్, నాయకులు ముని కుమార్, గణేష్, మాధవ మహేష్, నితీష్ కుమార్, వెంకటరమణ, చిరంజీవి, కృష్ణ కోనేటి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం కోసం కోట్లు వదిలేసుకున్న పవన్ కళ్యాణ్
## ఆస్తుల కోసం తల్లిని చెల్లిని బయటకి గెంటేసిన జగ్గు భాయ్



**మదనపల్లి (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సోదరుడైన నాగబాబుకి ఎంతగా నిలబడ్డారో ప్రపంచానికి మొత్తానికి తెలుసని మదనపల్లి జనసేన నాయకులు డా. మైఫోర్స్ మహేశ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తన సోదరుల కోసం తన వైవాహిక జీవితాన్ని కూడా వదులుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్. అయితే జగన్మోహన్ రెడ్డి ఆస్తుల కోసం తల్లిని చెల్లిని అంతెందుకు తన సొంత బాబాయిని ఎంత కిరాతకంగా గొడ్డలితో నరికి తన సొంత పేపర్లో హార్ట్ ఎటాక్ గ చిత్రీకరించిన వ్యక్తి. అలాంటి మహా ఘనుడు పవన్ కళ్యాణ్‌కి నీతులు బోధించడం ఎంత మాత్రం కరెక్ట్ అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచించాలి. పవన్ కళ్యాణ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే దమ్ము ధైర్యం లేక పోవడం వల్లే జగన్ చేతచేతగా మాట్లాడుతున్నారు. వాలంటీర్లు సేకరిస్తున్న సమాధానం అంతా హైదరాబాద్ నానక్ రామ్ గూడా లోని ఎఫ్.ఓ.ఏ అనే కంపెనీలో ఎందుకు ఉంది? ఆ కంపెనీ ఎవరిది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవా

- వాలంటీర్‌ల్లో కొంతమంది మహిళలు మైనర్ బాలికలపై అత్యాచారాలు చేయడం, వేధింపులకు గురి చేయడం, వివాహితులు కాపురాలు కూల్చడం నిజం కాదా?
- వీరి వేధింపులకు, అత్యాచారలకు బాధ్యులు ఎవరు? వాలంటీరి ద్వారా సేకరిస్తున్న డేటా దుర్వినియోగం అవుతుంటే ఏ అధికారి?ఏ మంత్రి భాధ్యత తీసుకుంటారు. ప్రతి వ్యక్తి ఆధార్, బ్యాంకు వివరాలు నుంచి సోషల్ మీడియా అకౌంట్ వివరాలు, ఎవరు ఎక్కడికి, ఎప్పుడు ఏ పని మీద వెళ్తున్నారు. అవివాహిత మహిళలు, ఒంటరి మహిళలు, యువతులు వివరాలు, వారి ఫోన్ నెంబర్లు సేకరిస్తున్న మాట నిజం కాదా?
- మహిళలు, యువతులు వివరాలు ఏ ఉద్దేశంతో తీసుకుంటున్నారు. వాలంటీర్లకు ఐడి కార్డులు కూడా లేవు అనేది వాస్తవం కదా?
- రాష్ట్రంలో మహిళలు అదృశ్యం అవుతున్న సీరియస్ విషయన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఆ విషయాన్ని మరుగునపెట్టేందుకే చెత్త మాటలు మాట్లాడుతున్నారు.
- ప్రశ్నిస్తే వ్యక్తిగత జీవితం గురించి ఆవాకులుచెవాకులు పేలుతున్న జగన్ గురించి మేము కూడా మాట్లాడగలం. తండ్రి చనిపోయినప్పుడు జగన్ ఎక్కడ ఎవరి దగ్గర ఉన్నాడు. కలకత్తాలో ఉన్న మాట వాస్తవమా కాదా? అప్పుడు ఆయన ఎవరితో ఏ టైప్ మీటింగ్ లో ఉన్నాడు. బెంగళూరు ప్యాలెస్ లో చేసిన అరాచకాల చిట్టా అందరికీ తెలుసు. అక్కడి రాసలీల గురించి వైసిపి మంత్రుల గంట, అరగంట వ్యవహారాలు, ఈ అరాచకాలు బయటకు వస్తాయనే ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో ఆ రాష్ట్ర కీలక కాంగ్రెస్ నాయకుడుకి ఎన్నికల ఫండ్ పేరుతో ఎన్ని వందల కోట్లు పంపించారు. ఆ డబ్బులు తీసుకు వెళ్లే బాధ్యతను ఏ ఉన్నతాధికారికి అప్పగించారో త్వరలో బయటపెడతాం. మీ ఇళ్లలో ఉన్న వారి అక్రమ సంబంధాలు, వాటి నేపథ్యంలో నేరాలు కూడా కడప జిల్లాలో ఎవరిని అడిగి అడిగిన చెబుతారు. తల్లిని చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి కూడా నీతులు చెబుతారు. జగన్.. నీలాగే మేము కూడా దిగజాలం ఉంది దిగజారి నీచంగా మాట్లాడగలం. కానీ మాకు సంస్కారం ఉంది. అందుకే హద్దుల్లో ఉండి మాట్లాడుతున్నాం. నీ ఓటమి నీ కళ్ళ ముందు కనిపిస్తుంది. అందుకే సంధి ప్రేలాపనలు పేలుతున్నావని అన్నారు.

# జగన్.. దిగుజారుడు రాజకీయాలు ఆపాలి
## బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**సర్వేపల్లి (జనస్వరం) :** బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రెండవ విడత వారాహి విజయ యాత్రలో భాగంగా మా అధినేత పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టంగా అడిగినటువంటి ప్రశ్నలకి సమాధానం చెప్పలేక రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ రెడ్డి, సిబీఐ దత్తపుత్రుడు ఒక్క పెళ్లి చేసుకున్న ఎక్కడా కూడా శంకుస్థాపనలకు గాని, స్వామి వార్ల కళ్యాణాలకు గాని దంపతులుగా పోలేని స్థితిలో ఉన్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ రెడ్డి మా అధినేత పవన్ కళ్యాణ్ గురించి నిన్న ఏదైతే వెంకటగిరిలోని నేతన్న హస్తం బటన్ నొక్కానాటికి వచ్చి అక్కడ ఆయన మాట్లాడినటువంటి మాటలకి ఈరోజు దీటుగా సమాధానం చెప్పనాటికి మేము సిద్ధంగా ఉన్నాం. అయితే అక్కడ మా అధినేత పెళ్లిళ్ల గురించి మాట్లాడినటువంటి దిగజారుడు రాజకీయాన్ని చేస్తున్నటువంటి అవినీతి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలని, 22 మంది ఎంపీలను ఇచ్చి ఆయనకి అధికారాన్ని గట్టపెడితే రాష్ట్ర ప్రజలని, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి మా అధినేత పవన్ కళ్యాణ్ ఏమేమి చేస్తున్నారో వాటిపైన దృష్టి పెట్టినటువంటి పరిస్థితి. అయితే మా అధినేత పవన్ కళ్యాణ్ అడిగింది వాలంటీర్ వ్యవస్థని తీసుకువచ్చారు. మంచిదే అయితే వీళ్ళకి పై అధికారి ఎవరు? అదే విధంగా వీళ్లల్లో కొంతమంది ఆడబిడ్డలపైన అత్యాచారాలు పెన్షన్లకి ఇచ్చినటువంటి నిధులని అపహరించడం. అదేవిధంగా వీళ్ళు చేస్తున్నటువంటి కొంతమంది కొన్ని వికృత చేష్టాలకి సంబంధించి వీళ్ళకి పై అధికారికి తెలియజేయాలంటే ఎవరికీ తెలియజేయాలి. అదేవిధంగా ఒక కుటుంబ సభ్యుడి యొక్క ఆధార్ కార్డుగా వచ్చు, అతను పర్సనల్ డేటా కావచ్చు ఆ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు. ఎంతమంది ఒంటరి మహిళలు ఉన్నారు అనేక విషయాలని డేటా తీసుకుంటున్నారు. అది తీసుకున్న డేటా తెలంగాణలోని హైదరాబాదులో ఎఫ్ఓఏ ప్రవేటు ఏజెన్సీకి వెళుతుంది. ఆ ఏజెన్సీ ఎవరిది? ఆ ఏజెన్సీ అన్నకు ఉన్నది ఎవరు? అదేవిధంగా ఒక కుటుంబానికి సంబంధించినటువంటి డేటా వాలంటీర్లకి ఎందుకు ఇవ్వాలి రేపు పొద్దున సైబర్ నేరగాల చేతులకు వెళితే ఒంటరి మహిళల పరిస్థితి ఏంది? ఆడబిడ్డలు పరిస్థితి ఏంది అనేటువంటి అనేక విషయాలు మీద ప్రశ్నల వర్షం కురిపిస్తే దానికి సమాధానం చెప్పలేక తత్తర బిత్తర పోతున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి అడిగినదానికి సమాధానం చెప్పలేక మా అధినేత పవన్ కళ్యాణ్ పిల్లలు గురించి మాట్లాడుతున్నారంటే మరి ఇంతకంటే దరిద్రం ఇంకేముంది. ఇకనైనా ప్రజలు కళ్ళు తెరవండి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా అన్నారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండలధ్యక్షులు ప్రసాద్, మండల నాయకులు జాకీర్, సందీప్, సుధాకర్, ఖాజా, శ్రీహరి, వంశీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్టు ఉంది..
# నెల్లూరు సర్వజన ప్రభుత్వ వైద్యశాల పరిస్థితి

**నెల్లూరు (జనస్వరం) :** కోట్ల రూపాయల వ్యయంతో అత్యధిక అత్యధిక సాంకేతిక పరికరాలతో అనుభవిజ్ఞానమైన వైద్యులతో నెల్లూరుకే తలమానికంగా నిలుస్తుంది అనుకున్న ఏసీ నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నిర్లక్ష్యం తాండవిస్తుందా అనిపిస్తుంది. ఒకే రోజున ఆక్సిజన్ అందక ఎనిమిది మంది చనిపోయారని సమాచారంతో అక్కడ చేరుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ సూపరిడెంట్‌ని విషయం అడిగి తెలుసుకున్నారు. మోస్ట్ ఎమర్జెన్సీ వార్డ్ లో ఉన్న 6 మందే చనిపోయారని ఆక్సిజన్ లేక పోవడం వల్ల కాదని అన్ని సాంకేతిక పరికరాలు సజావుగా పనిచేస్తున్నాయని చెప్పారు. గత వారంలో బ్రెయిన్ షాక్ వచ్చిన వ్యక్తికి ఎమ్మారై స్కానింగ్‌కి రాక స్కానింగ్ యుపిఎస్ పనిచేయడం లేదు జనరేటర్ లేదు అని సెలవిచ్చారు అదే విధంగా కర్ణాటకలో ఆధార్ కార్డు కలిగి ఉన్న వ్యక్తికి నెల్లూరులో ఉండగా అపెండిసైట్ రాగా ఇక్కడ ఆరోగ్య మిత్ర లేదని చెప్పారు. వాటిని గురించి పరిశీలించమని ఆయా పేషెంట్లకు ఫోన్ చేసి సంభాషణను వినిపించారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ నెల్లూరు కే తలమానికంగా నిలవాల్సిన ఈ ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యంతో మరుగున పడుతుంది. ఆరోగ్య మంత్రి విడుదల రజిని కోట్ల రూపాయల ఖర్చుతో వీడియో సెల్ఫ్ ప్రమోషన్ లో ఉన్నారు. ప్రజల ఆరోగ్యానికి మెరుగుపరిచే ప్రభుత్వ ఆస్పటల్ పట్టించుకునే పరిస్థితిలో లేరు. గత వారంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తి స్కానింగ్ కి జనరేటర్ పనిచేయట్లేదు అని ఫ్రంట్ డెస్క్ సిబ్బంది సెలవిచ్చారు. కర్ణాటకలో ఉన్న ఆధార్ కార్డు కలిగిన వ్యక్తికి అపెండిసైటిస్ కి ఎమర్జెన్సీ ఆపరేషన్ చేయాల్సి ఉంటే ఇక్కడ మేము చేయలేమని సిబ్బంది సెలవిచ్చారు. కోట్ల రూపాయల పరికరాలు అనుభవం గల డాక్టర్లు జిల్లాలోనే అతిపెద్ద మెడికల్ కాలేజీగా అవతరించినప్పటికీ, నిర్లక్ష్యం వల్ల జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కి చెడ్డ పేరు వస్తుంది. గతంలో మిత్రులు సామాజిక వాదులు ఒకటిన్నర నెల ఫైట్ చేస్తే కానీ గర్భిణీ వార్డులు ఉండే లిఫ్టుల్ని పనిచేయించలేకపోయారు. కోట్ల రూపాయల వెనకేసుకుంటున్న నాయకులు ప్రజల ఆరోగ్య పరిస్థితిని పట్టించుకునే పరిస్థితిలో లేరు. కలెక్టర్ నివేదిక తెప్పించుకొని లోటుపాట్లు ఉంటే సరి చేయాల్సింది ,ఈ విషయంలో ఎవరి పొరపాటు వలన గాని ఈ మరణాలు సంభవించి ఉంటే కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాము. ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ మేనిఫెస్టోలో మొట్టమొదటి ప్రజలకు నాణ్యమైన విద్య వైద్య సౌకర్యాలు పెంపొందించడం అని తెలిపారు. నాయకులు వారికి నాణ్యమైన వైద్యం కావాలంటే జిల్లాలు రాష్ట్రాల దాటే పరిస్థితి. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్టు ప్రజలకు జిల్లా వాసులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపయోగకరంగా లేదని స్పష్టంగా చెప్పగలము. నాయకులు అధికారులు స్పందించి ఫ్రంట్ డెస్క్ లో వాళ్ళకి విషయ పరిజ్ఞానం అందించి ఆసుపత్రిలో వైద్య వైద్య సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉంది. లేకుంటే జనసేన పార్టీ తరఫున నిరసనలు చేసి ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, శరవణ మౌనేష్, కార్తీక్, ప్రసన్న, నారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.



# వైసీపీ నాయకులు మీద చెప్పుల వర్షం కురుస్తుంది
## ఘాటుగా హెచ్చరించిన పేడాడ రామ్మోహన్ రావు



**ఆముదలవలస (జనస్వరం) :** జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన, పేడాడ రామ్మోహన్ రావు. శుక్రవారం జరిగిన వెంకటగిరిలో నేతన్న నేస్తం కార్యక్రమంలో ముఖ్య మంత్రి జగన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. వీటికి ఘాటుగా కౌంటర్ ఎటాక్ చేశారు వాలంటరీ వ్యవస్థ సేకరిస్తున్న సమాచారాన్ని అంతా నానక్ రామ్ గూడ లో ఎఫ్.ఓ.ఏ అనే కంపెనీలో ఎందుకు ఉంది అని ప్రశ్నించారు? వైయస్సార్ సిపి పార్టీ మంత్రులు, నాయకులు, పేటీఎం బ్యాచ్ అందరూ కలిసి వాలంటరీ వ్యవస్థను తప్పు తోవ పట్టిస్తున్నారని నిలదీశారు? అలాగే వైసిపి పార్టీ నాయకులు మంత్రులకి చెప్పు చూపించారు. ఇంకొకసారి పవన్ కళ్యాణ్ గారు గానీ జనసేన పార్టీ నాయకులను గాని కించపరిచే విధంగా మాట్లాడితే వైఎస్ఆర్‌సిపి నాయకులు మీద చెప్పులు వర్షం కురుస్తుందని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎలకల రమణ, జన సైనికులు ఫణి కుమార్, అశోక్, రాజు, మున్నా, కరుణ సాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# షేక్ రాజా ఆసుపత్రిని (చెరువుల ఆసుపత్రి) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలి



**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ 50వ డివిజన్ అధ్యక్షులు సోమి. రెడ్డిపల్లి. గంగాధర్, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, వీర మహిళలతో కలిసి షేక్ రాజా ఆసుపత్రిని (చెరువుల హాస్పిటల్) పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ షేక్ రాజా హాస్పిటల్ నీ మినీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చెయ్యాలని, అనేక సార్లు మేము డిమాండ్ చేసామని, ప్రతి నిత్యం ఇక్కడికి అనేక మంది ఇక్కడ వైద్యం చేసుకోవటానికి వస్తారని, వారికి సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఈ ఆస్పత్రిలో ఈఎన్‌టీ విభాగం గాని, డెర్మటాలజీ విభాగం గాని, కంటి పరీక్షలు విభాగం గాని లేకపోవడం, ఇక్కడ చేసే రక్త పరీక్షలు పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేవని, ఎక్స్‌రే లేదని, ఈసీజీ లేదని, లివర్ ఫంక్షన్ ఏవిధంగా పనిచేస్తుందో తెలుసుకొనే సౌకర్యం లేదని, ఈ సౌకర్యాలు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హాస్పిటలో శుభ్రత లేదని, వర్షం వస్తే నీరు లోపలకి వచ్చేస్తుందని, కనీసం బెడ్ల మీద దుప్పట్లో కూడా లేవని వెల్లంపల్లి శ్రీనివాస్ ఎస్కే.రాజా హాస్పిటల్ నీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చెయ్యమని అనేక సార్లు మేము డిమాండ్ చేస్తే చేతులెత్తేసారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నేను కచ్చితంగా గెలుస్తా షేక్ రాజా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి తీరుతాం. లేదా సామాన్య వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని, గుళ్ళునుదోచుకోవడం, అక్రమ నిర్మాణాలు మీద డబ్బులు దండు కోవడం లో శ్రద్ధ హాస్పిటల్ అభివృద్ధిలో లేదని, వాలంటీర్స్ వ్యవస్థలో కచ్చితంగా లోపాలు ఉన్నాయని, నవరత్నాలు అమలు చేయ్యడం కాదు నవరత్నాలు రద్దు చెయ్యడానికి వారు ఉన్నారని భవానిపురం లో నాగేంద్ర అనే వాలంటీర్ ను నాయుకుడు కొడితే స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించలేదన్నారు. 50వ డివిజన్ అధ్యక్షుడు రెడ్డిపల్లి గంగాధర్ మాట్లాడుతూ శనివారం పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన మహేష్ ఆధ్వర్యంలో కేబీఎన్ కాలేజీ దగ్గర ఉన్నటువంటి షేక్ రాజా హాస్పిటల్ ను విజిట్ చేయడం జరిగిందని ముఖ్యంగా హాస్పిటల్ పరిసర ప్రాంతాలు అన్నీ కూడా తనిఖీ చేయడం జరిగిందని ఇక్కడ కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఎవరికైనా గుండె నొప్పి వస్తే ఈ హాస్పిటల్ నందు సరైన ఎక్విప్మెంట్ లేక ఇక్కడ నుండి జిజిహెచ్‌కి వెళ్లాల్సి వస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ ప్రభుత్వ స్థలం ఉందా దాన్ని కబ్జా చేద్దామని చూడడమే తప్ప ఈ హాస్పిటల్‌లో సరైన వసతి లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టించుకోవడంలేదని అదే విధంగా మా నాయకులు పోతిన మహేష్ మీద ప్రతి ఒక్క పకోడీ గాడు కూడా ఇష్టానుసారం అవాకులు చవాకులు పేలితే దానికి తగిన రీతిలో మీకు బుద్ది చెప్తామని మీలాంటి పకోడీ గాళ్లకు మా మహేష్ గారిని విమర్శించే స్థాయి కాదని మీరు వెల్లంపల్లి ఆఫీస్ నందు టీలు సమోసాలు అందించుకోవడానికి పనికొస్తారు తప్ప దేనికి పనికిరారన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గంగా ధర్, రెడ్డిపల్లి అనిత, మొబీనా, పిళ్ళ రవి, రామ్ శెట్టి మురళి, సాబికర్ నరేష్, వాడపల్లి సురేష్, చొక్కర నగేష్, చిట్టి రమణ, మొక్క రామారావు, మల్లెపు విజయలక్ష్మి, గన్ను శం కర్, శ్యామ్, వద్దాది రాజేష్, పల్లంటి ఆది, పులిచేరి రమేష్, రాసిన జగదీష్ చలమలశెట్టి, శిరీష, సుకాసి భాను ప్రకాష్ పొలిశెట్టి శివ, లండ ప్రశాంత్, శ్రీను పండు, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెదఎరుకపాడు వార్డు సమస్యలు తీర్చాలి




**గుడివాడ, (జనస్వరం) :** పట్టణ స్థానిక పెదఎరుకపాడు వార్డులో గుంతలమయంతో ఉన్న రోడ్లు, పిల్లల పార్కు సమస్యల మీద వార్డు ప్రజలు మరియు గుడివాడ పట్టణ జనసైనికులు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ గుడివాడ పట్టణ స్థానిక పెదఎరుకపాడు వార్డులో రోడ్లు గుంతల మయం కావడంతో అక్కడ ఉన్న స్థానికులు, వాహనాదారులు, స్కూలు పిల్లలు, ఆ రోడ్లో వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా అడపా బాబ్జి పేరు మీద పిల్లల పార్కు ఏర్పాటు చేస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం ఒక తట్ట మట్టి కూడా వెయ్యలేకపోవడం చాలా దౌర్భాగ్యం అని ఆరోపణ చేశారు ఈ ఆహ్లాదకరమైన పార్కులు లేకపోవడం వల్ల పిల్లలు సెల్ ఫోన్లు కి టీవీలకు దగ్గరగా అయ్యి ఆహ్లాదకరమైన వాతావరణం దూరం అవుతున్నారని దయచేసి గుడివాడ పట్టణ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను తీర్చాలని వార్డ్ ప్రజలు తరఫున, గుడివాడ జనసేన పార్టీ తరఫున తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సమస్య ఎక్కడ ఉంటే అక్కడ జనసేన పార్టీ ఉంటు ప్రజల సమస్యల మీద పోరాడుతూ ఉంటారని ప్రశ్నించేవాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందని మా నాయకుడు నేర్పిన సిద్ధాంతంతో గుడివాడ పట్టణంలో అనేక సమస్యల మీద పోరాడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మీరా షరీఫ్ నూనె అయ్యప్ప, దివిలి సురేష్, పందిళ్ళ శీను, గంట అంజి, చరణ్ తేజ్, శివ, చరణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ సీఎంగా ఉండటం.. రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాల్సిన విషయం



**మదనపల్లి (జనస్వరం) :** జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటాన్ని రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాల్సిన విషయం అని మదనపల్లి కమ్మవీధి జనసేన పార్టీ కార్యా లయంలో ప్రెస్ మీట్ లో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగరపు రామదాస్ చౌదరి అన్నారు. మధ్యప్రదేశ్ లో ఒక వ్యక్తి మీద ఒక ఉన్మాది మూత్ర విసర్జన చేస్తే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అతని పిలిచి నా పాలనలో ఇలాంటి సంఘటన జరగడం బాధా కరం అని అతని కాళ్ళు కడిగి క్షమించమని అడగటం ఎంతో ఔనత్యానికి నిదర్శనమన్నారు. జగన్మోహన్ రెడ్డి కి తల కాయలో గుజ్జు తప్ప మెదడు లేదు కనీసం పక్క రాష్ట్రల ముఖ్యమంత్రిలను చూసి నేర్చుకోవాలి. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఒక దళితుడు పైన నలుగురు సామూహికంగా మూత్రవిసర్జన చేస్తే కనీసం నువ్వు ఒక స్టేట్మెంట్ కూడా ఇవ్వలేదని దీన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తొందని అన్నారు. వైసీపీ వాళ్ళు ఏ కార్యక్రమం చేసిన పవన్ కళ్యాణ్ వ్యక్తి గత జీవితం పైన విమర్శలు చేస్తున్నారు ఇలా చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.

# ఓ జగన్.. వీరమహిళలు చెప్పులతో నీకు బడిత పూజ చేస్తారు జాగ్రత్త




**అనంతపురం (జనస్వరం) :** జగ్గు భాయ్ నీ పద్ధతి మార్చుకోకపోతే.. జనసేన వీర మహిళలు పాదరక్షకులతో నీకు బడిత పూజ చేస్తారు ఒళ్ళు జాగ్రత్త!! అంటూ.. అనంతపురం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో అనంతపురం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో వీరమహిళలు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సి.బి.ఐ అనుబంధ చార్జ్ షీట్ ను సి.బి.ఐ కోర్టులో ప్రవేశపెట్టింది అందులో మీ చెల్లి షర్మిల, మాజీ సిఎస్ అజయ్ కల్లం మీ భార్య భారతి రెడ్డి పి.ఏ సునీల్ మరి కొంతమందిని విచారించిన స్టేట్మెంట్లలో మీ బతుకులన్నీ బట్టబయలు అయినాయి. వివేకానంద రెడ్డి హత్య వ్యవహారంలో మీ కుటుంబ సభ్యులకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సంబంధాలు ఉన్నాయని స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ విషయ వ్యవహారాలు ప్రజల్లో చర్చ జరుగుతాయని దురుద్దేశంతో కుట్రపూరితంగా.. డైవర్ట్ రాజకీయాల్లో భాగంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భార్యల ప్రస్తావన మరియు ఇతరుల భార్యల గురించి, వ్యక్తిగత జీవితాల గురించి ప్రస్తావన చేసావని మాకు అర్థమయింది. కానీ ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు మీ హత్య రాజకీయాలు, కోడి కత్తి వ్యవహారాలు అన్ని అర్థమయిపోయినాయి. కానీ విధి లేని పరిస్థితుల్లో నీకు సమాధానం చెప్పవలసిన ఆవశ్యకత ఏర్పడింది కాబట్టి సమాధానం చెబుతున్నాం. వైసీపీ నాయకుల్లారా? కార్యకర్తలారా? జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏమన్నా మాట్లాడితే ఉచిత సలహాలు ఇచ్చే మేధావులారా!! ప్రభుత్వ ధనం ఖర్చు చేసి బహిరంగ సభలు పెట్టి ముఖ్యమంత్రి హోదాలో ఇతరుల వ్యక్తిగత విషయాలు మాట్లాడకూడదని జగ్గు భాయ్‌కి చెప్పండి? వినకపోతే ఇంత గడ్డి పెట్టండి? అని లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి హెచ్చరించారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl